
వివరాలు లోపలి పేజీల్లో..

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు


ఆలయాలకు పోటెత్తిన భక్తులు

దేవాలయాల వద్ద అన్నదానాలు


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 23, మే 2025 | 16 పేజీలు

# సబ్సిడీపై సహకార.. డ్రోన్‌లు



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నాయి. అర్హత కలిగిన రైతులందరికీ సంఘాల్లో సభ్యత్వాలను కల్పిస్తున్నారు. సభ్యత్వం కలిగిన ప్రతి రైతు దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను పొందుతున్నారు. అంతేకాకుండా సంఘాల ద్వారా అమలు చేస్తున్న పథకాలను సైతం తీసుకుంటున్నారు. తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లిస్తూ సంఘాల అభివృద్ధికి పాటుపడుతున్నారు. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని పరపతి సహకార సంఘాలు నష్టాల బాటలోనే నడుస్తున్నాయి. వాటి అభివృద్ధిపై సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. సభ్యుల సంఖ్యను పెంచడం రుణాలను అందజేయడం తిరిగి సకాలంలో వసూలు చేసి విత్తనాలు, ఎరువులు రైతులకు అందజేస్తూ సంఘాల బలోపేతంపై ఫోకస్ పెట్టారు.

- ఏఐఎఫ్ పథకం కింద అందజేత
- రైతులకు ప్రయోజనం కలగనున్న డ్రోన్ లు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 107 పిఏసిఎస్‌లు
- యూరియా కొరత లేకుండా చర్యలు
- అందుబాటులో రైతులకు పత్తి విత్తనాలు
- అదనపు గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణానికి ప్రతిపాదనలు

గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితుల కారణంగా కొన్ని సంఘాలు నష్టాల బాటలోనే ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆర్థిక పరిపుష్టి సాధించేలా సహకార సంఘాలకు డ్రోన్లను సబ్సిడీపై అందజేసేందుకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గము నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్న అగ్రి ఇన్ఫ్రా ఫండ్(ఏఐఎఫ్) పథకం కింద డ్రోన్లను సబ్సిడీపై ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు అందజేసేందుకు నిర్ణయించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 107 సహకార సంఘాలు ఉన్నాయి. పాలకవర్గాల కాలపరిమితి ముగిసినప్పటికీ మరో ఆరు నెలల పాటు కాలపరిమితి పొడిగిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సంఘాల ద్వారా మరిన్ని పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసేందుకు ప్రభుత్వంతో పాటు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కూడా నిర్ణయం తీసుకుంది. వానాకాలం సీజన్ కొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. గత నాలుగైదు రోజులుగా వాతావరణం చల్లబడడం అకాల వర్షాలు కురుస్తుండడంతో రైతులు దుక్కులు దున్నటం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సీజన్ ప్రారంభం నాటికి డ్రోన్లను రైతులకు అందజేసి వరి, పత్తి చేలకు పురుగుల మందులను పిచికారి చేయించే విధంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పాలకవర్గము కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. సెంట్రల్ బ్యాంక్ డ్రోన్ కంపెనీలతో చర్చలు చేస్తుంది. సదరు కంపెనీల యాజమాన్యంతో

2 లో..


ప్రైవేటు పాఠశాలల తలుపులతకు నోటీసులు అందిస్తున్న విద్యాశాఖ అధికారులు..

# ప్రయివేట్ విద్యా సంస్థల.. ఇష్టారాజ్యం

## కనీస వసతులు కరువు

- నిబంధనలు ఉల్లంఘన.. విద్యార్థుల భద్రతా గాలిలో దీపం
- ఫీజుల పేరుతో దోపిడికి తెరిసిన ద్వారాలు
- ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తున్న ప్రైవేటు పాఠశాలల ఇంటింటి ప్రచారం
- నిబంధనల విస్మరిస్తున్న నిర్వాహకులపై కొరడా ఝులిపిస్తున్న జిల్లా విద్యాశాఖ

భువనగిరి – ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థల దోపిడి రోజు రోజుకు అడ్డూ.. అదుపు లేకుండా పోతుంది. వ్యాపార ధోరణితో కొన్ని పాఠశాలల యాజమాన్యాలు వ్యవహారిస్తుండటంతో సామాన్యుడికి ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారింది. కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కార్పోరేట్ విద్యా సంస్థల తరహాలో హోర్డింగులు, బోర్డులను ఏర్పాటు చేస్తూ మరోవైపు ఎన్నికల ప్రచారాన్ని తలపించే రీతిలో ఇంటింటి ప్రచారాలను నిర్వహిస్తున్నారు. కార్పోరేట్ విద్యా సంస్థల తరహాలో విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కుతూ చౌటుప్పల్, పోచంపల్లి, రామన్నపేట, వలిగొండ,

2 లో..

# గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు తక్షణం చర్యలు తీసుకోవాలి



రెవెన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి

2వ పేజీలో..

భువనగిరి, మే 22 ప్రభాతవార్త

పల్లెలు పచ్చదనంతో వెలసిల్లెందుకు గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వీరారెడ్డి

# రోడ్డుపై చిరు వ్యాపారుల ధర్నా

సమస్యను పరిష్కరించేందుకు హామీ ఇవ్వడంతో విరమణ

మిర్యాలగూడ, మే 22 ప్రభాతవార్త

పోలీసులు...షాపు వ్యాపారులు కలిసి తమను వ్యాపారం చేసుకొనివ్వడం లేదని అరోపిస్తూ పుట్‌పాత్‌పైన పండ్లు, ఇతర విక్రయాలు సాగిస్తూ జీవనం గడుపుకునే పలువురు వ్యాపారులు గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన



2వ పేజీలో..

## సబ్సిడీపై సహకార డ్రోన్‌లు

(మొదటి పేజీ తరువాయి..)

డ్రోన్లు రైతులకు ఇప్పించేలా పక్కా ప్రణాళిక తయారు చేస్తుంది. ఆయా కంపెనీల నుండి టెండర్లను ఆహ్వానించి తక్కువ ధరకు క్వాలిటీ డ్రోన్స్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. డ్రోన్ల సరఫరా బాధ్యత కూడా కంపెనీలకు అప్పగించనున్నారు. డ్రోన్ల వినియోగంతో ఆర్థికంగా పరిపుష్టి సాధించవచ్చని అంటున్నారు. వీటిని సబ్సిడీపై అందజేసేందుకు నిర్ణయించారు. ప్రస్తుతము మార్కెట్లో డ్రోన్ల వ్యాపారులు ఎకరానికి 500 రూపాయలు తీసుకుంటున్నారు. సహకార సంఘాలకు సంబంధించి డ్రోన్లు ద్వారా మందులను పిచికారి చేస్తే ఎకరానికి 300 చొప్పున ధరను నిర్ణయించేందుకు తీర్మానించారు. తక్కువ ధరకు మందులను పిచికారి చేసుకునే అవకాశం కలగడంతో పాటు ఆర్థిక భారం రైతులకు తగ్గుతుంది. డ్రోన్ల వినియోగం బట్టి ఆదాయం కూడా పెరుగుతుంది. ఎక్కువ సమయాన్ని వినియోగిస్తే ఎక్కువ ఆదాయాన్ని పొందవచ్చు. అంతేకాకుండా ఈ డ్రోన్లను ఆపరేట్ చేసేందుకు సిబ్బందిని నియమించాలి. ఎవరైతే ముందుకు వస్తారో వారికి ఉపాధి అవకాశాలు కలుగుతాయి. వానాకాలం సీజన్ ప్రారంభం నాటికి ముందుగా ఒక్కొక్క వ్యవసాయ పరపతి సహకార సంఘానికి ఒకటి నుంచి రెండు డ్రోన్లు సబ్సిడీపై అందజేసేందుకు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ నిర్ణయించింది. సంఘాల డిమాండ్ ప్రకారము డ్రోన్లను అందజేయనున్నారు. అవసరాన్ని బట్టి ఒక్కొక్క సంఘానికి డ్రోన్లు సరఫరా చేసే సంఖ్యను పెంచనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఏఐఎఫ్ పథకం కింద ఉమ్మడి జిల్లాలోని సహకార సంఘాలకు ఈ డ్రోన్లను సబ్సిడీపై అందజేస్తే తక్కువ ధరకు మందులను పిచికారి చేయడంతో రైతులకు లబ్ది చేకూరుతుంది. సహకార వ్యవస్థలో కూడా వినూత్న సంస్కరణలకు ప్రభుత్వము శ్రీకారం చుడుతుంది. అదేవిధంగా తెలంగాణలో రైతుల సౌకర్యార్థం మరిన్ని గోదాములు శీతల గిడ్డంగులు నిర్మించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. నాబార్డు ఆర్ ఐ డి ఎఫ్ నిధులతో గోదాములు శీతల గిడ్డంగుల సామర్థం పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన సంగతి తెలిసిందే. వానాకాలం సీజన్ నిమిత్తం 40 విత్తన ప్యాకెట్లను జిల్లాల వారీగా సిద్ధం చేశారు. మరో పది రోజుల్లో రెండు కోట్ల ప్యాకెట్లు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. రైతులకు సరిపడా పచ్చి రొట్టె విత్తనాలను అందజేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంది. డిసిసిబిలు అపెక్స్ వ్యవసాయ సహకార సంఘాల్లో ఆడిటింగ్ నిర్వహించి అక్రమాలకు పాల్పడినట్లు తేలితే వారి నుంచి నిధులు రికవరీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీర్ఘకాలంగా ఒకేచోట పనిచేస్తున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల సీఈఓ లను కూడా బదిలీ చేసే చర్యలను తీసుకుంది. వానాకాలం సీజన్లో యూరియా కొరత లేకుండా కూడా ప్రభుత్వము కృషి చేస్తుంది. రైతుల నుండి సమస్యలు ఏర్పడకుండా చూస్తుంది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిర్ణయించిన ప్రకారము యూరియా పంపాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను పూర్తిస్థాయిలో సరఫరా చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి జేపీ నడ్డాకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. సరిపడా యూరియా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. లేనిపక్షంలో రైతులకు ఇబ్బందులు కలుగుతాయి. ఎన్ని టన్నుల యూరియా అవసరమో వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు అంచనాలను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి పంపారు. రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ రంగంలో కూడా నూతన సంస్కరణలకు శ్రీకారం చుడుతూ రైతుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుంది. వానాకాలం సీజన్ కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఖాతాల్లో జమ చేయాలని రైతులకు కోరుతున్నారు.

## ప్రైవేటు విద్యా సంస్థల ఇష్టారాజ్యం

(మొదటి పేజీ తరువాయి..)

భువనగిరి, తుర్కపల్లి, బొమ్మలరామారం, ఆలేరు తదితర మండలాల్లో విచ్చల విడిగా అద్దె భవనాలను తీసుకుని ఇరుకు తరగతి గదుల్లో విద్యా బోధనల చేస్తూ మూడు పూలు.. ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయి. జిల్లా విద్యాశాఖా ధికారుల నుంచి అనుమతులు పొందేది ఒకపేరుతో అయితే క్షేత్ర స్థాయిలో కొన్ని కార్పోరేట్ విద్యా సంస్థల పేర్లను తోకలుగా తగిలిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షింపజేసుకుంటున్న సంఘటనలు లేకపోలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అధికారికంగా, అనధికారికంగా సుమారుగా 150 వరకు ప్రైవేటు విద్యా సంస్థలు కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. పాఠశాలలోనే యూనిఫారాలు, పాఠ్య పుస్తకాలను కొనుగోలు చేయాలన్న నిబంధనలు పెట్టడంతో పాటు కొన్ని పాఠశాలల యాజమాన్యాలు విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా జిల్లాలో కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మాత్రం జిల్లా విద్యా శాఖ నుంచి పొందిన అనుమతుల మేరకు పాఠశాలను నిర్వహిస్తూ విద్యా బోధన కొనసాగిస్తుంటే మరికొంత మంది మాత్రం విద్యను వ్యాపారంగా మార్చి అడ్డగోలుగా ఫీజులు దండుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. తమ పిల్లలను ప్రైవేటు స్కూల్లో చదివించాలని తల్లిదండ్రుల ఆకాంక్షను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. చేతిలో చిల్లి గవ్వలేని నిరుపేద కుటుంబాలకు చెందిన తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల నిర్వాహకుల ఆకర్షణలకు అప్పులు చేసి పిల్లలను చదివించుకుంటున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యాశాఖ ఉత్తర్వులు గాలికి వదిలేస్తున్నారన్న ఫిర్యాదులు జిల్లా విద్యాశాఖకు వెళ్లడంతో నిబంధనలను ఉల్లంగించిన యాజమాన్యాలపై కొరడా ఝులిపిస్తున్నారు. జిల్లా పరిధిలోని చౌటుప్పల్ మండల కేంద్రంలోని అంబిటస్, శ్రీ చైతన్య పాఠశాలలు నిబంధనలను విస్మరిస్తున్నారని నోటీసులు జారీ చేశారు. ఇతే తరహాలో జిల్లాలో మరికొన్ని ప్రైవేటు పాఠశాలలు కొనసాగిస్తున్నారని జిల్లా విద్యాశాఖకు ఫిర్యాదులు వెల్లినట్లు సమాచారం.

### నిబంధనలను గాలికి..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాల ఏర్పాటుకు ముందు అగ్నిమాపక శాఖ నుంచి అనుమతి పొందాలి. సంబంధిత అధికారులు భవనాన్ని పరిశీలించి అనువుగా ఉంటేనే ధృవీకరించాలి. కానీ కొన్ని నిబంధనలకు అనుకూలంగా లేకపోయినా రాజకీయ ఒత్తిళ్లు, పలుకుబడితో అటు.. ఇటుగా ఉన్న అనుమతులు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. తర్వాత రెన్యువల్ సమయంలో కూడా పేపర్ల ఆధారంగానే సర్టిఫైడ్ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

### స్కూల్‌లోనే అన్నీ కొనాలి..

అడ్మిషన్ పొందిన పాఠశాలలోనే నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఇతరాత్ర సామాగ్రిని కొనాల్సి వస్తుంది. అవసరం ఉన్నా.. లేకపోయినా అన్నీ తమ పాఠశాలలోనే ఖరీదు చేయాలి. లేదంటే యాజమాన్యం ఒప్పుకోదు. కొనేంత వరకు విద్యార్థులను ఇబ్బందులు పెట్టడం రివాజుగా మారింది. ధర తక్కువగా ఉందని బయటి మార్కెట్‌లో కొనుగోలు చేస్తే వాటిని ఒప్పుకోవడం లేదు. టై, బెల్టుతో పాటు నోటు పుస్తకాలు మా స్కూల్ పేరు ఉన్నవే కొనాలని పలువురి విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

### మౌలిక సదుపాయాలు కరువు..

ఇరుకు గదులు, అద్దె భవనాలు, అపార్ట్‌మెంట్లల్లో కొన్ని ప్రైవేటు విద్యా సంస్థల తరగతులను నిర్వహిస్తుంటడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యాలకు గురౌతున్నారు. మూడు, నాలుగు అంతస్తులు కలిగిన అపార్ట్‌మెంట్లల్లో పాఠశాలలను నిర్వహిస్తుండటంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురౌతున్న సంఘటనలు లేకపోలేదు. దీనికి తోడు పాఠశాల ఆవరణలో క్రీడా మైదానంతో పాటు మౌళిక సదుపాయాలు కరువయిన పాఠశాలలు సైతం లేకపోలేదు.

### అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన..

కార్పోరేట్ విద్యా సంస్థల తరహాలో విద్యాబోధన జరుగుతుందని ఎన్నికల ప్రచారాన్ని తలపించే రీతిలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్న కొన్ని విద్యా సంస్థల్లో అర్హత లేని నిరుద్యోగులతో విద్యా బోధన కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్‌కెజి, యూకెజి విద్యాబోధన లేకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు శిశు తరగతి నుంచే విద్యార్థుల్లో తమ పాఠశాలల్లో చేర్పించి ఆశల పల్లకిలో కొనసాగుతున్న విమర్శలు లేకపోలేదు.

## గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు తక్షణం చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో పారిశుధ్యం మెరుగుకు చేపట్టవలసిన పలు అంశాలను సంబంధిత అధికారులతో సమీకించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూవ్యక్తిగత మరుగుదొడ్లకు, వ్యక్తిగత సోక్ పిట్స్, కమ్యూనిటీ సోకు ఫిట్స్, డ్రైనేజ్ సోక్ పిట్స్ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.జిల్లాలోని 428 గ్రామపంచాయతీల్లో కమ్యూనిటీ సోక్ పిట్స్ తప్పని సరిగా నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ఇప్పటి వరకు 11 మంజూరు చేసినందున ఈ మాసంలో పూర్తిచేయాలన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కూడా వ్యక్తిగత సోక్ పిట్ లను మంజూరు చేయాలన్నారు. 4997 సోక్ పిట్ లను మంజూరు చేయగా 112 మాత్రమే ప్రారంభించడం జరిగిందన్నారు. స్వచ్ భారత్ మిషన్ క్రింద 12 కమ్యూనిటీ టాయిలెట్ కాంప్లెక్స్ మంజూరు చేశామని, సత్వరమే పూర్తి చేయించాలన్నారు. ఎంపీడీఓలు పంచాయతీ సెక్రటరీ లతో నిర్మాణ పనులపై సమీక్షిస్తూ ప్రగతి సాధించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## రోడ్డుపై చిరు వ్యాపారుల ధర్నా

(మొదటి పేజీ తరువాయి..)

రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఫుట్‌పాత్ వ్యాపారులు మాట్లాడారు. సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా ఇదే ఫుట్‌పాత్‌పై చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం గడుపుతున్నట్లు చెప్పారు. అయితే రోడ్డు విస్తరణలో భాగంగా ఇటీవల కాలంలో నిర్మించిన డ్రైనేజీ కాల్వను దాటి చిరు వ్యాపారం చేసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించిన క్రమంలో ఆ డ్రైనేజీ కాలువను దాటి ముందుకు వెళ్లితే అక్కడ ఉన్నటువంటి షాపు యాజమానులు తమ వద్ద ఉంచినటువంటి బండ్లను తీసివేయాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయం చూపకుండా తోపుడు బండ్లను తీసివేయాలని పోలీసులు దౌర్జన్యం చేస్తున్న తీరుపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయం చూపకుండా చిరు వ్యాపారులమైన తమను పోలీసులు ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. సుమారు గంటకు పైగా ధర్నా చేయడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఎమ్మెల్యే వచ్చి న్యాయం చేసే వరకు ధర్నా కొనసాగిస్తామని పోలీసులకు తేల్చి చెప్పడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇదే విషయమై మాజీ కౌన్సిలర్ జానిపాషతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ధర్నా వద్దకు చేరుకొని ఎమ్మెల్యేతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మిర్యాలగూడ టూటౌన్, వన్‌టౌన్, రూరల్ సిఐలు సోమ నర్సయ్య, మోతీరామ్, పిఎస్‌డి ప్రసాద్‌లు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, మే 22 - ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ఉన్న రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం జల్ సంచేయ్ జన్ భాగీ దారి కార్యక్రమంలో భాగంగా రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మించడానికి చేపట్టవలసిన చర్య గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రహదారి వెంట ఇంకుడు గుంతలు ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. వర్షపు నీరు నేలలోకి ఇంకి భూగర్భ జల మట్టం పెరుగుతుంది, తద్వారా నీటి కొరత సమస్య పరిష్కారం అవుతుందని అలాగే రహదారులపైన నీరు నిల్వకుండా రోడ్ల పాడైపోకుండా ఉంటాయి అని అన్నారు. ఇంకుడు గుంతలు రోడ్ల పక్కన, వర్షపు నీరు నిల్వడానికి ఎక్కువ అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గ్రామ, మండలం మరియు జిల్లాస్థాయిలో మార్కింగ్లు పెద్ద ఎత్తున చేయాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మార్కింగ్ చేసిన ప్రదేశంలో జెసిబి ద్వారా పంచాయతీరాజ్ శాఖ ఏఈ ల పర్యవేక్షణలో ఇంకుడు గుంతలను త్రవ్వాలన్నారు. అనంతరం స్థానికంగా దొరికే చిన్న రాళ్లను గుంతలో నింపాలన్నారు. రానున్న వర్షాకాలంలో చుక్క వర్షపు నీరు కూడా వృధా కాకుండా భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన పద్ధతిలో చేపట్టాలని వర్షపు నీరు గుంతలోకి చేరే విధంగా మాత్రమే నిర్మాణం ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇంకుడు గుంత నిర్మాణం అనంతరం త్రవ్విన మట్టిని అలా వదిలేయడం ద్వారా ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టి ఎటువంటి ఉపయోగం ఉండదని, కాబట్టి ఇంకుడు గుంత నిర్మించిన వెంటనే మట్టిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంత ఫోటోలను జెల్ సంజయ్ జెన్ భాగి దారి పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. దేశంలోనే జల్ సంచయ్ జన్ భాగీదారి కార్యక్రమంలో జిల్లా రెండవ స్థానంలో ఉందని ఇంకా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి మొదటి స్థానంలో నిలవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## వెంకటేష్ మృతి బాధాకరం



**చింతపల్లి,22మే,ప్రభాతవార్త:**
చింతపల్లి మండలం,తీదేడు గ్రామానికి చెందిన సందే వెంకటేష్ మృతి బాధాకరంఅని తీదేడు గ్రామతాజా మాజీ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి అన్నారు.గురువారం వెంటేష్ మృతదేహానికి పూలమాల వేసి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతుడి తండ్రి సందే సాయులుకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేసి,ఔదార్యాన్ని చాటుకున్నారు.వెంకటేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.వారివెంట తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్,దాసరి మారయ్య,మల్లిగారి యాదయ్య, చంద్రయ్య,కోటయ్య,సందే లక్ష్మయ్య, పల్లెటి నర్సింహా,రొడ్డశ్రీను, సాయి,భిక్షం,వెంకటయ్య,రామలింగయ్య,కిరణ్,తదితరులు ఉన్నారు.

## సీజన్ వ్యాధులపట్ల పాడి రైతులు జాగ్రత్తలు పాటించాలి

**చింతపల్లి,22మే,ప్రభాతవార్త:**



మానవ మనుగడకు ప్రకృతి సంపదతోపాటు పశుసంపద కూడా చాలా ముఖ్యం. ప్రత్యక్షంగా, పరోక్షంగా మానవ సమాజానికి పశు సంపద ఎన్నో విధాలుగా మేలు చేస్తున్నది. కాలానికి అనుగుణంగా ఆరోగ్యంపై మనుషులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారో పశువులకు కూడా అలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చింతపల్లి మండల పశువైద్యాధికారి భానుకిరణ్ అన్నారు. వానాకాలంలో కురిసిన వర్షాలతో నీటి పరిసరాలు,వాతావరణం కలుషితం అవుతాయని, పశువులకు మేయడానికి మేత,తాగడానికి శుభ్రమైన నీరు లభించదని,దీంతో అనారోగ్యానికి గురవుతాయని,రోగ నిరోధక శక్తి వ్యాధులబారిన పడతాయని ఆయన తెలిపారు.వ్యాధిసోకిన పశువుల మలమూత్రాలు,నోరు,కళ్లనుండి వచ్చే ద్రవాల ద్వారా కూడా ఇతర పశువులు వ్యాధిబారిన పడతాయని,సీజనల్ వ్యాధులను రైతులు కనిపెడుతూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.అయితే ప్రస్తుతం కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే వానాకాలంలోవచ్చే రోగాలనుంచి పశువులను కాపాడుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా తొలిదశలోనే పశువులకు వచ్చిన రోగాన్ని గుర్తిస్తే ,కొంతమేరకు నష్ట నివారణ చర్యలు చేపట్టవచ్చన్నారు.అదేవిదంగా పశువులకు వచ్చే వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.వార్షలకు ఎక్కువగా తడిసిన జంతువులు చలికి వణుకుతుంటాయని, దీంతో శరీర ఉష్ణోగ్రతలుమారి అనారోగ్యానికి గురవుతుంటాయని తెలిపారు.తరచూ నీటిలో తడిస్తే జ్వరానికి గురవుతాయని,ఈదుగాలులకు పశువుల్లో న్యూమోనియా వ్యాప్తిచెంది శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తుతాయని,దీంతో నీరసించిన పశువులు మేతను తీసుకోకుండా చనిపోతాయని,వాటిని వెంటనే ఆసుపత్రికి తీసుకురావాలని తెలిపారు.వానాకాలంలో మూగజీవాలను పశువుల పాల్లోనే ఉంచాలని,వర్షాలు పడుతున్న సమయంలో వాటిని చెట్ల కింద ఉంచడంవల్ల పిడుగుపాటుకు గురై మరణించే అవకాశం ఉందన్నారు.అలా మృతి చెందినచో మండల వైద్యాధికారిని సంప్రదించాలని కోరారు.వానాకాలంలో వ్యాప్తి చెందే గాలికుంటువ్యాధి అరుదుగా కనిపించే చెంపవాపు,జబ్బ వాపు,గొంతువాపువంటి లక్షణాలను గుర్తిస్తే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు.అలాగే వర్షప్రభావంవల్ల గొర్రెలకు గెట్టెవాపు,గెట్టే చెడిపోవడం(పాటురోగం) సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని, ఎప్పటికప్పుడు పశువైద్యాధికారులను సంప్రదించాలని కోరారు.

## ఎమ్మార్వో,డిప్యూటీ ఎమ్మార్వోలకు సత్కారం

**మర్రిగూడ,22మే,ప్రభాతవార్త:**



మర్రిగూడనూతన ఎమ్మార్వోగా పదవీ బాధ్యతలు చేపట్టిన జక్కర్తి శ్రీనివాస్‌ను గురువారం సోషలిస్టు విద్యార్థిసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నక్క వెంకటేష్ శాలువాతో సత్కరించారు. పలు అంశాలపై వారితో చర్చిస్తూ, భూ సమస్యలపై వచ్చే పేదలకు నిష్పక్షపాతంగా వ్యవహరించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎమ్మార్వో చంద్రశేఖర్,నక్క సంజీవ , ఉన్నారు.

## బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం



**చండూరు,22మే,ప్రభాతవార్త:**
చండూరు మున్సిపాలిటీలోగల అంగడిపేటలో బొడ్రాయి తృతీయ వార్షికోత్సవంలో భాగంగా గురువారం చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన వెంట అంగడిపేట మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం,ఇరిగి శంకర్,ఇరిగి వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## రైతుసేవా సహకారసంఘంలో సబ్సీడిపై విత్తనాలు: సుష్మ

**చండూరు,22మే,ప్రభాతవార్త:**



రైతుసేవా సహకారసంఘం చండూరునందు తెలంగాణ ప్రభుత్వం అందించే సబ్సీడి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సంఘం చైర్మన్ కోడి సుష్మ వెంకన్న తెలిపారు. జీలుగా 30కెజిలు రూ.2137,జనుము 40కెజిలు రూ.2510,బిపిటి 25 కెజిలు రూ.1075ల సబ్సీడీతో అందుబాటులో ఉన్నాయని,కావలసిన రైతులు తమ ఆధార్‌కార్డు, పట్టా పాస్‌బుక్కులు తీసుకువచ్చి సబ్సీడీతో ఇచ్చే విత్తనాలను తీసుకోవాలని,ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**చండూరు,22మే,ప్రభాతవార్త:**
చండూరు మున్సిపాలిటీ పరిధిలోని లకినేనిగూడెం గ్రామంలోగల శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి ఉత్సవాలను ఆలయ కమిటీ చైర్మన్ సామ యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అంతకు ముందు ఉదయం ఆంజనేయస్వామి విగ్రహానికి అర్చకులు పున్న వేణు మంత్రోచ్ఛరణలతో విశిష్ట పంచామృత అభిషేకాలు నిర్వహించారు.అనంతరం అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిలుకూరి శేఖర్‌రెడ్డి,సామ వెంకట్‌రెడ్డి,కళ్లెం సురేందర్‌రెడ్డి,నల్లకృష్ణయ్య,చొప్పించి లింగయ్య,పాశం నర్సిరెడ్డి,కారింగు శ్రీనివాసులు,కారింగు చంద్రశేఖర్, సామ రాంరెడ్డి,పాశం వెంకట్‌రెడ్డి,సింగపురం సంజీవరెడ్డి,కారింగు రాజు,చొప్పరి నరసింహ (ఎల్ఐసి),సామ సత్తిరెడ్డి,చొప్పరి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బోర్ మోటార్ ఏర్పాటు

**మర్రిగూడ,22మే,ప్రభాతవార్త:**



శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన బోరు మోటార్‌ను మాజి ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేశారు.ఈ బోర్ మోటార్ ఏర్పాటుతో ప్రజలకు ఇబ్బంది లేకుండా నీరు అందటంతో, మర్రిగూడ గ్రామ ప్రజలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్,గ్రామశాఖ అధ్యక్షుడు పొనుగోటి శేఖర్, ఎంపిడివో. చినమునయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి యూసుఫ్,సిబ్బంది రమేష్,మహేష్,శ్రీరాములు,ముత్తయ్య, పాల్గొన్నారు.




## ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య..

**.ఆలేరు మే 22 ప్రభాతవార్త**



చేతికంది వచ్చిన కొడుకుకు ఏదైనా ఉపాధి దొరికితే తన కష్టాలు తీరుతాయని ఆశించిన తల్లికి పుత్రశోఖమే మిగిలింది. కడు పేదరికంలో కుటుంబ నావ సాగుతున్న క్రమంలో భర్తను కోల్పోయి నప్పటికీ కొడుకు, కుమార్తెను ఆలనగా పెంచిన తల్లికి ఉన్న ఒక్కగానొక్క కొడుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో ఆమె దుఖాన్ని ఆపడం ఎవరితరం కాలేదు. ఆలేరు భరత్ నగర్ కు చెందిన ఇబ్రాహీం, సోనీ దంపతులకు ఇద్దరు సంతానం. కూలీపని చేసుకుంటూ జీవనం సాగుతున్నక్రమంలో ఇంటిపెద్ద ఇబ్రాహీం కొన్నేళ్ల క్రితం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతరం కాలంలో సోనీ కూలీపని చేస్తూ ఇద్దరు పిల్లలను పోషిస్తోంది. మూడు నెలల క్రితం కూతురు పెళ్లి చేసింది. కొడుకు యూసుఫ్ (17) చెడు స్నేహితులతో తిరుగుతుతూ చెడు వ్యసనాలకు అలవాటయ్యాడు. తల్లి సోనీతో పాటు బంధువులు, కాలనీ వాసులు యూసఫ్ ను మనసు మార్చేందుకు చేసిన యత్నాలు విఫలమయ్యాయి. గురువారం ఆలేరు పట్టణ శివారులోని బీరప్పగుడి సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన విషయమై అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును దర్యాప్తు చేపడతామని సీఐ కొండల్ రావు తెలిపారు.

## కంకర వేశారు తారు మరిచారు



**నేరేడుచర్ల మే22 ప్రభాతవార్త**
నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని జాన్ పహాడ్ రోడ్డు నుండి మిర్యాలగూడ రోడ్డు వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి కంకర వేసి నెలలు గడుస్తున్న తారు వేయకపోవడంతో స్థానికులు ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, స్థానిక మున్సిపాలిటీ లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ఈ బైపాస్ రోడ్డు నిర్మాణానికి 1.10 కోట్ల రూపాయలు పంచాయత్ రాజ్ శాఖ నుండి మంజూరు కాగా తారు రోడ్డు నిర్మాణానికి రహదారి మొత్తం కంకర పరిచి తారు రోడ్డు నిర్మాణంలో నెలల తరబడి జాప్యం చేస్తుండడంతో పరిసర ప్రాంత గృహస్తులు పాదచారులు కంకర వలన నడవలేని పరిస్థితి నెలకొంది, ద్విచక్ర వాహన దారుల పైన కంకర రాళ్లు పడుతుండడంతో వాహనాన్ని నడపలేక పోతున్నారు, వాహనాలు వెళ్లే సమయంలో కంకర రాళ్లు పాదచారులపై ఇతర వాహన చోదకులపై పడుతుండడంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు, బైపాస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు కొంతమేరకు తొలగిపోతాయని భావించిన స్థానిక ప్రజలకు కంకర వేసి తారు రోడ్డు నిర్మాణంలో జాప్యం చేయడంతో అసలు రోడ్డు నిర్మాణం ప్రారంభించకపోయినా బాగుండేదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, గతంలో కనీసం నడిచి వెళ్లే పరిస్థితి అయినా ఉండేదని కంకర వేసి వదిలి వేయడంతో వెళ్లలేకపోతున్నామని ఆందోళన చెందుతున్నారు, ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని ఇప్పటికైనా వెంటనే తారు రోడ్డు వేయించి ప్రజల ప్రయాణికుల వాహన చోదకుల ఇక్కట్లు తొలగించాలని కోరుతున్నారు

## నీటిలో మునిగి యువకుడు మృతి..

**.... ప్రభాతవార్త కేతేపల్లి మే 22**



నీటిలో మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన కేతేపల్లి మండలం ఉప్పల పహాడ్ మూసి ఏటిలో గురువారం చోటు చేసుకుంది, స్థానికులు తెలిపిన వివరాలు ఆంధ్రప్రదేశ్ నుంచి భువనగిరి కి బైక్ పై వస్తున్న ఇద్దరు యువకులు మూసి నీటిలో దిగారు, ఒక యువకుడికి ఈత రాకపోవడంతో మృతి చెందినాడు, సమాచారం అందుకున్న పోలీసులు సులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, పోలీసు వారు కేసు దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలి

*నడిగూడెం, మే 22, ప్రభాతవార్త:*
ఖరీఫ్ సీజన్ మొదలవుతున్నందున నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతాంగానికి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ప్రతియేటా నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. వ్యవసాయ శాఖ అధికారుల ఉదాశీనత, నిర్లిప్తత వల్ల ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అమాయకులైన రైతులకు అంటగట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ షాపులపై వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ విత్తనాలను రైతులకు అమ్మక ముందే ఆయా కంపెనీల విత్తనాల నమూనాలను షాపుల నుండి సేకరించి ల్యాబ్ లకు పంపించి పరీక్షలు చేయించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు నేటి వరకు ప్రక్రియను ప్రారంభించిన దాఖాలాలు లేవని ఆరోపించారు. నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోయిన సందర్భాల్లో షాపు యజమానితో పాటు ఆప్రాంత వ్యవసాయ శాఖ అధికారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.




## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం

*నడిగూడెం, మే 22, ప్రభాతవార్త:*
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారము ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం ప్రథమ సంవత్సరం తెలుగు పేపర్ 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. 79 మంది విద్యార్థులకు గాను 71 మంది పరీక్షలకు హాజరైనట్లు చీఫ్ సూపరిండెంటెంట్ విజయ నాయక్ తెలిపారు. మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షకు పదిమంది విద్యార్థులకు ఏడుగురు హాజరయ్యారని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలను కల్పించామన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

## సొసైటీలో కొనసాగుతున్న విచారణ

*మునగాల మే 22 ప్రభాతవార్త*



మండల పరిధిలోని తాడువాయి లో సొసైటీ అవకతవకలపై విచారణ కొనసాగుతున్నట్లు విచారణ అధికారి ఇందిరా తెలిపారు. సొసైటీ పరిధిలోని కలకోవా, జగన్నాధపురం ,తాడ్వాయి, వెంకట్రాంపురం, మాధవరం గ్రామాల రైతులతో విచారణ చేసినట్లు తెలిపారు. పూర్తి ఆధారల సేకరణలో భాగంగా కొనసాగుతున్నట్లు చెప్పారు. రైతులు చెల్లించిన డబ్బులకు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి లేదన్నారు. రసీదుల ఆధారంగా రైతులకు న్యాయం చేయనున్నట్లు తెలిపారు. 23న నేలమర్రి రేపాల రైతుల యొక్క బహిరంగ విచారణ జరగనున్నట్లు తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి యొక్క రసీదులతో హాజరు కావాలన్నారు.

## సంస్థాగతంగా బలోపేతమే లక్ష్యం

*నడిగూడెం, మే 22, ప్రభాతవార్త:*
తెలుగుదేశం పార్టీకి మండలంలో పూర్వ వైభవాన్ని తీసుకురావడంతో పాటు సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో టీడీపీ నూతన కమిటీలను నియమిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం వల్లాపురం, నారాయణపురం, చాకిరాల గ్రామాలలో పార్టీ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ ప్రాబల్యం వున్న ప్రతీచోట అభ్యర్థులను పోటీలో నిలపబోతున్నామని చెప్పారు. వల్లాపురం గ్రామ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వట్టికూటి నర్సయ్య, మైనంపాటి వెంకటరెడ్డి, నారాయణపురం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా చాపల వెంకటేశ్వర్లు, అంబటి వీరారెడ్డి, చాకిరాల గ్రామ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా పోలిశెట్టి గోవిందులు, బత్తిని వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ కె జబీర్, నాయకులు జాని, సుందరయ్య, వీరయ్య, నాగేశ్వరరావు, ఏసు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా, బోనస్ డబ్బులను వెంటనే చెల్లించాలి.

*కోదాడ ,మే 22, ప్రభాతవార్త:*
వేసంగి సీజన్లో ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు.గురువారం ఆర్డీవో సూర్యనారాయణను రైతులతో కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. కోదాడ పిఏసిఎస్ పరిధిలోని గ్రామాలైన కోదాడ, కొమరబండ, తమ్మర, గుడిబండ,తొగర్రాయి, గణపవరం, కూచిపూడి గ్రామాలలో కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 2 కోట్ల 25 లక్షల రూపాయలు బకాయిలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని, కొనుగోళ్లు పూర్తయి 20 రోజులు కావస్తున్న నేటి వరకు రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ కాలేదు అన్నారు. వానాకాలం సీజన్ లో కూడా రైతు భరోసా రాని రైతులు ఉన్నారని, ఇప్పటివరకు మూడున్నర ఎకరాలు ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా ఇచ్చారని, రైతులందరికీ బోనస్ తో పాటు రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనగాల కొండయ్య, మునగా రాంప్రసాద్, కొండ సురేష్, లింగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



*అనంతగిరి మే 22 ప్రభాత వార్త:*
మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో మాజీ ఎంపీటీసీ రమేష్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఉదయం విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు ఆలయ పూజారి నల్లని చక్రవర్తుల లక్ష్మణాచార్యులు రుద్ర సూక్తమ పల పంచామృతలు 14 రకాల ద్రవ్యాలతో స్వామివారికి విశేష అభిషేకాలు చేశారు.అనంతరం రుద్ర హవనము,మన్యసుక్త హోమాలు చేపట్టి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి సహగ్ర నాగవల్లి సాహితి సహగ్ర నామ మార్చిన 1085 తమలపాకులతో నిర్వహించారు.తీర్థప్రసాద వితరణ చేశారు దాతలు సహకారంతో మహా అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జొన్నలగడ్డ కృష్ణ,చాపల శ్రీనివాసరావు,గ్రంధి రామారావు,యూత్ సభ్యులు, మహిళలు,భక్తులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*మునగాల మే 22 ప్రభాతవార్త*
సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చదువుకున్న వారే ఎక్కువగా మోసపోతున్నారని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా, రెంటల్, ఇన్వెస్టెంట్, లోన్స్, బెట్టింగ్ యాప్, కస్టమర్ కేర్ మోసాలు అధికంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొబైల్ యాప్ లో జాగ్రత్తలు వహించాలన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడినప్పుడు సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఫోన్ 1930 కి ఇతర సమస్యలు ఎదురైతే 100 కి డయల్ చేయాలని ఆయన తెలిపారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్న తరుణంలో మండల ప్రజలు, యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్ల వలలో అనేకమంది చిక్కుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించి ఇబ్బందులకు గురికాకుండా ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలని కోరారు.

## వైభవంగా హనుమత్ జయంతి వేడుకలు



*కోదాడ, మే 22, ప్రభాతవార్త:*
మున్సిపల్ పరిధిలోని పలు హనుమాన్ ఆలయాలలో గురువారం హనుమత్ జయంతి వేడుకలను ఆలయాల కమిటీల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై గల కోదండ రామాలయంలో, సూర్యాపేట రోడ్డులో గల వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ఆవరణలో వేంచేసియున్న ఆంజనేయ స్వామి ఆలయంలో, శ్రీరంగాపురంలో హనుమత్ ఆలయంలో, బాలాజీ నగర్ లోని ఆంజనేయస్వామి దేవాలయంలో జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించు కున్నారు. గురువారం తెల్లవారుజామున నుండే భక్తులు బారులు తీరి ఆంజనేయ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక హోమాలలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాలను నిర్వహించారు.

## ఘనంగా హనుమజ్జయంతి

*నడిగూడెం, మే 22, ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో హనుమజ్జయంతి వేడుకలు గురువారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాలలో హనుమ జయంతి వేడుకలు అంబరాన్ని అంటాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖర్ శర్మలు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఆకు పూజ నిర్వహించారు. భక్తులు కన్నుల విందుగా వేడుకలను తిలకించారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో వేడుకలు అనంతరము అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. సిరిపురం, రత్నవరం, చాకిరాల, శ్రీరంగాపురం, వేణుగోపాలపురం, వల్లపురం, తెల్లబెల్లి గ్రామాలలో వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. సుందరకాండ పారాయణం చేశారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. స్వామివారికి నైవేద్యాలను సమర్పించారు. తీర్థప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలు ముగి సాయి. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామ వీధుల గుండా ఊరేగింపు చేశారు.

## రూ. 10 వేలు ఆర్థిక సహాయం

*నడిగూడెం, మే 22, ప్రభాతవార్త*



:మండలంలోని రామాపురం గ్రామంలో ఇటీవలి కాలంలో అనారోగ్యం తో మరణించిన అమరబోయిన వెంకటప్పయ్య మృతి వారి కుటుంబానికి తీరని లోటని పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నారు. గురువారం మృతుడి కుమారుడు రాంబాబు కు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో ముకుందా పురం మాజీ సర్పంచ్ పందిరి కళావతి,పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు సేకు శ్రీనివాస రావు ,కుటుంబ సభ్యులు రమాదేవి గ్రామస్తులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి భవిష్యత్తులో ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*మునగాల మే 22 ప్రభాతవార్త*



మునగాల మండల కేంద్రంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టి భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలో పాల్గొన్నారు. ఆలయానికి చేరిన భక్తులతో ఒక్కసారిగా కికకిటలాడిపోయాయి. హనుమాన్ నామస్మరణతో ఆలయాలు మారుమోగాయి . ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం హనుమాన్ ఉత్సవ విగ్రహాలతో గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. కలకోవా వెంకటరాంపురం నారాయణ గూడెం , బరాకత్ గూడెం, మాధవరం, గణపవరం, తిమ్మారెడ్డి గూడెం ,కొక్కిరేణి, ముకుందాపురం, ఆకు పాముల, తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




# ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

బీబీనగర్, మే 22 (ప్రభాతవార్త):

శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్ పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన వ్యాపారస్తులు రంగ పద్మ సుదర్శన్ గౌడ్ లు గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాత రంగ పద్మ సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం శాశ్వతంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కూడా తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భాష బోయిన పెంటయ్య, మాజీ సర్పంచ్



కడెం లతా రాజేష్ బాబు, శివగళ్ల ఇస్తారి, మాజీ ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ సంజీవరెడ్డి, గార్లపాటి కృష్ణమూర్తి, ఎరుకల పెంటయ్య, ఎలుకల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పంజాల ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, ఆకుల శేషు హనుమంతరావు, కనుక బోయిన రాజ మల్లేష్, అంజయ్య, జంగయ్య, శ్రీ రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

రామన్నపేట, మే22 (ప్రభాతవార్త)

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన గోపగోని కృష్ణ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల సహకారంతో మంజూరైన 70 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కృష్ణ భార్య గిరిజ, కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీటీ సీ వనం హర్షిని చంద్రశేఖర్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మాయిగూడెం కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు మోటే మారయ్య ,మాజీ పాల సంఘం చైర్మన్ గురజాల



అంజిరెడ్డి, ఆనంద్ యాదవ్ ,గోపగోని మల్లయ్య ,బాతుక ఎంకన్న, తిరుపాల ఐలయ్య ,మోటె సత్తయ్య ,గోపగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

రామన్నపేట, మే22 (ప్రభాతవార్త)

విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని రామన్నపేట మండల విద్యాధికారి గవ్వ జ్యోతి అన్నారు. రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 20 నుంచి 24 వరకు జరుగుతున్న ఎఫ్.ఎల్.ఎన్ కెపాసిటీ బిల్డింగ్ పై 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం 3వ రోజు ఉపాధ్యాయులకు తగు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోని ఉపాధ్యాయులైన మీరే దేశ నిర్మాతలని అందువల్ల ప్రాథమిక స్థాయి విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదిగా ఉండాలని ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో మౌళిక భాషా గణిత సామర్థ్యాల సాధనే లక్ష్యంగా జరుగుతుందని బోధనా



నైపుణ్యాలను మెరుగుపర్చడానికి, విద్యార్థుల అభ్యసనాన్ని పెంపొందించడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ ఉద్దేశాన్ని నెరవేర్చే విధంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో మంచి వాతావరణాన్ని పెంపొందించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ఉయ్యాల బిక్షమయ్య, శీతి రహీం, పాల్వంచ హరికిషన్, సిలివేరు అనిల్ కుమార్, బి. రాములు, కోటేశ్వర్, వి. కృష్ణ, పి. శ్రీనివాసరావు ఉపాధ్యాయులు

## నీర్నెముల గ్రామాన్ని సందర్శించిన డి.ఎల్.పి.ఓ ప్రతాప్ నాయక్

రామన్నపేట, మే22 (ప్రభాతవార్త)

మండలం నీర్నెముల గ్రామం లో మంచినీటి ట్యాంకులకు మెట్లు లేక ఇబ్బంది పడుతున్నారని గత నెల 24న జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన క్రమంలో ఈ విషయంపై గ్రామంలో పర్యటించి విచారణ కొరకు డి.ఎల్.పి.వో ప్రతాప్ నాయక్ గురువారం నీర్నెముల గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్న మరి కొన్ని సమస్యలకు ప్రభుత్వం నుండి నిధులు వస్తే తప్ప పరిష్కారం చేయలేమని తెలిపారు. తక్షణమే మంచినీటి ట్యాంకులకు మెట్లు నిర్మించే విధంగా జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించని యెడల గ్రామంలో నిరాహార దీక్షలు చేసైన సమస్యలను పరిష్కారం కోసం పోరాడుతామని,జిల్లా కలెక్టర్ నిధులనుండైనా తక్షణమే మెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాపుట్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్ గ్రామ ప్రజలు బండ జగన్ మోహన్ రెడ్డి,బోయిని మల్లేష్, నాగటి లక్ష్మణ్ ,నేమనంది లింగయ్య ఆవుల కిష్టయ్య, బెల్లం నరసింహ,రామచంద్రం ఆవుల సత్తయ్య,గంగుల విఠల్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



బీబీనగర్, మే 22 (ప్రభాతవార్త)

:హనుమాన్ జయంతి పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రంగాపురం ఎయిమ్స్ వద్ద గల ఆంజనేయస్వామి ఆలయం తోపాటు కొండమడుగు, వెంకిర్యాల, పడమటి సోమారం, రహీంఖాన్ గూడ, మహాదేవపురం ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకం, సింధూర పూజలు నిర్వహించారు. అర్చకులు హనుమంతుడికి మన్య సూక్త సహిత అభిషేకంతో మహా మంగళహారతి నైవేద్యం నివేదన చేశారు. అనంతరం దాతలు కెవి నేచర్ కంపెనీ యజమాని గిరిధర్, సంజీవరెడ్డి ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కవడపు శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం ప్రభాకర్, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, నాయకులు ఆకుల ప్రభాకర్, మాజీ చైర్మన్ ఆకుల శ్రీనివాసులు, ధర్మకర్తలు దండెం రవీందర్, గాండ్ల నగేష్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గాండ్ల రమేష్, మూల స్వామి, కందాడి బాల్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

భువనగిరి ,మే 22 (ప్రభాతవార్త)

దళిత వైతాళికుడిగా ప్రసిద్ధి చెందిన భాగ్య రెడ్డి వర్మ జయంతిని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడం ఎంతో హర్షణీయం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయులు శ్రీ భాగ్యరెడ్డివర్మ 137వ జయంతి ఉత్సవములు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉ ందనా న్నారు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డివర్మ (మే 22,1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడని, 19061933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారన్నారు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటకమండలి, అహింసా సమాజంలనుస్థాపించిహైదరాబాదు ప్రాంతములో సంఘ సంస్కరణలకై ఎంతో కృషి చేశారు. ఇలాంటి సంఘ సంస్కర్త జయంతి మన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షణీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బునాదిగాని కాలువ పనులను పూర్తిచేసి సాగునీరు అందించాలి

ఆత్మకూరు(ఎం) మే 22 (ప్రభాత వార్త):




పెండింగ్ లో ఉన్న బునాదిగాని కాలువ పనులను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కోరారు. గురువారం మండలంలో అంబోజు రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఐ పార్టీ మండల సమితి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా పనులు జరిగిన పూర్తి స్థాయిలో జరుగక సాగునీరు అందించకపోవడంతో ఈ ప్రాంత రైతులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, బడ్జెట్లో నిధులు కేటాయించిన పనులు ప్రారంభించడం లేదని, వెంటనే పనులను పూర్తి చేసి సాగునీరు అందించాలని ఆయన కోరారు. గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, మండల పార్టీ నాయకులు యాస బుచ్చిరెడ్డి, జల్లి రాములు, పాశికంటి లక్ష్మీనరసయ్య, చెక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, సుల్తాన్ పురుషోత్తం, సోలిపురం లింగారెడ్డి, ఎండి నయీమ్, బత్తిని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

పెద్దవూర మే 22 (ప్రభాత వార్త)

గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని డిపిఓ వెంకయ్య అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సందర్శించి కార్యదర్శులకు శానిటేషన్ పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**చండూరు,22మే,ప్రభాతవార్త:**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన 10లక్షల 36వేల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొరిమి ఓంకారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాటిట ఒక వరం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, మాజీ సర్పంచులు పడసనబోయిన యాదయ్య, మేకల వెంకన్న, బొమ్మరబోయిన ప్రేమలత సైదులు, మాజీ ఎంపిటిసిలు బొమ్మరగొని యాదయ్య, మాజీ తుమ్మలపల్లి దేవస్థానం చైర్మన్ గజ్జెల కృష్ణారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు రమణారెడ్డి, గుణగంటి సత్తయ్య, బుషిపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌కౌంటర్లు అప్రజాస్వామికం

**గట్టుప్పల్,22మే,ప్రభాతవార్త:**



ఎన్‌కౌంటర్లు అప్రజాస్వామికమని సిపిఎం మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం అన్నారు. ఛత్తిస్గడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 27మంది మావోయిస్టులు మృతి చెందడంపై ఆయన స్పందించారు. గురువారం ఆయన స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మావోయి స్టులు శాంతిచర్చలకు సిద్ధమేనని ప్రకటించినప్పటికీ ఏకపక్షంగా ఎన్‌కౌంటర్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కేంద్రం మొండివైఖరి అవలంభిస్తుందని మండిపడ్డారు. తక్షణమే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అమాయక ప్రజలపై చేస్తున్న నరమేధానికి కేంద్రం స్వస్తి పలకాలని మల్లేశం డిమాండ్ చేశారు. మావోయిస్టుల విజ్ఞప్తి లేఖను పట్టించుకోలేదని మండిపడ్డారు. మూర్ఖంగా మావోయిస్టుల పేరుతో గిరిజనులను కాల్చి చంపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా చర్చలపై సానుకూలంగా స్పందించి శాంతియుత వాతావరణానికి కృషి చేయాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రోడ్డు మరమ్మతు పనులకు శంకుస్థాపన



**చిట్యాల రూరల్, మే 22, ప్రభాతవార్త**

:కొన్నేళ్ల నుంచి కంప చెట్లతో కమ్ముకుని, గుంతలమయంగా మారిన చిట్యాల మండలంలోని పాటివారిగూడెంకు వెళ్లే దారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు, కంపచెట్లు తొలగించి, గుంతల్లో మట్టిని తోలించేందుకు చేపట్టిన మరమ్మతు పనులకు గురువారం అధికారులు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. దారి మరమ్మతుల పనులకు సహకరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు పాటివారిగూడెం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్ సామిడి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కందాటి మహేందర్ రెడ్డి, రామాలయం చైర్మన్ సామిడి సాయికృష్ణ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి లింగస్వామి, కృష్ణయ్య, నాయకులు నర్సిరెడ్డి, మాధవరెడ్డి, మల్లారెడ్డి, జంగారెడ్డి, లింగారెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కౌంటర్ల పేరిట మావోయిస్టులను హత్య చేయడం రాజ్యాంగ విరుద్ధం:

**మునుగోడు మే 22 ప్రభావ వార్త**



మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్ పేరిట కాల్చి చంపటం చట్ట విరుద్ధమని, ఇది రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమని మునుగోడు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న గురువారం తెలిపారు. దేశంలో రెండు వర్గాల ప్రజలు ఉన్నారని – ఒక వర్గం దోపిడీ చేసే వర్గం కాగా, మరొకటి దోపిడీకి గురవుతున్న వర్గమని అన్నారు. మావోయిస్టులు పేదలు, కార్మికుల హక్కుల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేస్తున్నారని అలాంటి వారిని ఎన్కౌంటర్ల పేరుతో హతమార్చడం కేంద్ర ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమన్నారు. ప్రజల్లో మావోయిస్టుల పట్ల సానుభూతి పెరుగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రజలు మావోయిస్టులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని, ఈ విధమైన దమన విధానాలను ప్రజలు ఇక భరించరని స్పష్టం చేశారు.

## జూన్ 1న ఉచిత కంటివైద్య శిబిరం

**మర్రిగూడ,22మే,ప్రభాతవార్త:**

జూన్ 1వ తేదీన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో మర్రిగూడ మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు మర్రిగూడ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల నుండి ఈ శిభిరానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం ఉంటుందని, అదేవిదంగా అవసరమైనవారికి కంటి ఆపరేషన్‌కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## అనాధలుగా మారిన చిన్నారులు ...సహాయం కోసం ఎదురుచూపు

**గట్టుప్పల్,22మే,ప్రభాతవార్త:**



మండలం వెల్మకన్నె గ్రామంలో మానవతను కుదిపేసే ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వల్లపు మల్లేష్ ఇటీవల హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే మల్లేష్ భార్య వల్లపు హేమలత తన ప్రియుడితో కలిసి మల్లేష్‌ను హత్య చేసింది. దీంతో వారి ఇద్దరు చిన్నారులు తండ్రిని కోల్పోయి, తల్లి జైలులో ఉండటంతో పూర్తిగా అనాథలుగా మారిపోయారు. గూడులేని పక్షులుగా, ఆ చిన్నారులు తిండికోసం బాధపడుతూ తమను ఆదుకోవాలని ఆ చిన్నారులు ప్రజలను వేడుకుంటున్నారు. చిన్నారుల నానమ్మ, తాత వృధ్ధాప్యంలో ఉండి, జీవనోపాధికోసం పనులకు చేసుకోలేని స్థితిలో ఉన్నారు. దీంతో చిన్నారుల ఆలనపాలన చేసేవారులేక దయనీయ స్థితిలో ఉన్నారు. మంచి మనసుతో దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించి చిన్నారులను ఆదుకోవాలని తాత వల్లపు చంద్రయ్య, నానమ్మ వల్లను వెంకటమ్మ కోరుతున్నారు. దాతలు సహకరించి చిన్నారులను ఆదుకోవాలని వారు కన్నీటితో వేడుకుంటున్నారు. వల్లపు చంద్రయ్య, కెనరా బ్యాంకు, కొమ్మపల్లి బ్రాంచ్, ఐఎఫ్‌సి కోడ్ సిఎన్ఆర్‌బి 0001877, అకౌంట్ నెంబర్ 1877101003729కు దాతలు తమ సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

## పిట్టగూడకు రక్షణ కవచం...ట్రాన్స్‌కో అధికారుల విధులు...?

**మర్రిగూడ,22మే,ప్రభాతవార్త:**



ట్రాన్స్‌కో అధికారుల విధి నిర్వహణ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఈ పిట్టగూడు చూస్తేనే కనిపిస్తోంది. గ్రామపంచాయతీలలో వెలుగని బల్బులను మరమ్మత్తులు చేయాలని పలుమార్లు వినియోగదారులు ఫిర్యాదులను నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరించడం చెప్పకనే చెప్పవచ్చు. సంవత్సరన్నరపైగా గ్రామపంచాతీలలో అధికారులదే పరిపాలన ఉన్నప్పటికీ ప్రత్యేక అధికారులు గైర్హాజరు కావడం విశేషం. మర్రిగూడ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో కార్యదర్శుల పని తీరు నిర్లక్ష్యం వహించడం రెండవ దఫా. మండలంలోని కొన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారులు, గ్రామ కార్యదర్శులు సమయపాలన పాటించి విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు.




## 12 ఎస్సీ గురుకుల జూనియర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి.

**మునుగోడు మే 22 ప్రభాత వార్త**



రాష్ట్ర ప్రభుత్వం అనాలోచ్నితగా తీసుకున్న నిర్ణయం సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల లను రాష్ట్రవ్యాప్తంగా 12 కళాశాలలను మూసివేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్) జిల్లాప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ప్రభుత్వం గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేరని సాకుతో జూనియర్ కళాశాల మూసివేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ జాప్యం వల్లనే గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరలేకపోతున్నారన్నారు. కళాశాలలో అడ్మిషన్లు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తక్షణ ప్రవేశాల విధానం అమలు చేయడం లేదన్నారు. దీని వలన ప్రైవేట్ కాలేజీలకు విద్యార్థులను దోచుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. విద్యార్థులు లేరనే సాకు అసంబద్ధమైన్నాడని అన్నారు. అడ్మిషన్లు జాప్యం చేయడం వలన గురుకుల జూనియర్ కళాశాలలో అడ్మిషన్ విద్యార్థులు పొందలేకపోతున్నారన్నారు. గురుకులల్లో జూనియర్ కళాశాలను మూసి వేయడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా 12 జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## మత్తు రహిత సమాజమే నా లక్ష్యం



**మునుగోడు మే 22 ప్రభావ వార్త**

చేతిలో మైక్ పట్టుకొని, ఫ్లెక్సీ ద్వారా సందేశాలు అందిస్తూ, "బ్రతుకును చిత్తు చేస్తుంది మద్యం... దానికి దూరమైతే అభివృద్ధి తథ్యం", "వద్దు వద్దు డ్రగ్స్ వద్దు... ఆరోగ్యమే ముద్దు" అనే నినాదాలతో విచిత్ర వేషధారణతో మద్దిరాల మండలానికి చెందిన గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ చైతన్యం కల్పిస్తున్నా ప్రజల్లో అలజడి సృష్టించిన సంఘటన మునుగోడు లోనీ వారాంత సంతలో గురువారం చోటు చేసుకుంది. వివరాలు అడగగాజాతరలు, ఉత్సవాలు, సంతల వంటి ప్రజా రద్దీ ఎక్కువగా ఉన్న చోట్ల మత్తు పదార్థాల వాడకానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన పెంచేలా ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తున్నానని తెలిపారు. మత్తు రహిత సమాజమే లక్ష్యమన్నారు. ఈ దిశగా ప్రజా సంఘాలు, సమాజ సేవకులు నడుం బిగించాలని కోరారు. తదనంతరం మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం డ్రగ్స్ వద్దు, ప్రాణ మే ముద్దు, సేవ్ లైఫ్" వంటి నినాదాలతో కరపత్రాలు పంపిణీ చేశారు.

## మధుసూదన్ రెడ్డి కి ఘన నివాళి

**మునుగోడు మే 22 ప్రభాత వార్త**



మునుగోడు మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన వెదిరే మేగా రెడ్డి తండ్రి మధుసూదన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న గత ఐదు రోజుల క్రితం మరణించారు. గురువారం ఆయన చిత్రపటానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేగా రెడ్డి కుటుంబానికి సానుభూతిని తెలిపి, వారి తండ్రి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మారగోని అంజయ్య గౌడ్, పాల్వాయి వెంకట్ రెడ్డి, మేకల శ్రీనివాస్ రెడ్డి, దోకూరు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్" లో దాగి ఉన్న అసలు నిజాలు బహిర్గతం

నకిరేకల్ .ప్రభాతవార్త .మే 22

సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా విప్లవోద్యమ అగ్ర శిఖరం, ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ జలగం జనార్ధన్ అలియాస్ జెన్ను సార్ అందించిన పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు మందారి డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. నకిరేకల్ పట్టణంలోని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయం (యానాల మల్లారెడ్డి స్మారక భవనం)లో కామ్రేడ్ జలగం జనార్ధన్ జన్ను సార్ నాలుగవ వర్ధంతి సభ అంబటి చిరంజీవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం డేవిడ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ జన్ను 40 సంవత్సరాలు పీడిత ప్రజల విముక్తి కోసం విప్లవోద్యమంలో పనిచేసి, అనేక నిర్బంధాలను, దాడులను, జైలు జీవితాలను ఎదుర్కొన్నాడని తెలిపారు. దున్నే వానికి భూమి నినాదంతో నక్సల్బరి పిలుపునందుకొని భూస్వాములకు, దొరలు, పటేల్, పట్వారిలకు వ్యతిరేకంగా పోరాటం సాగించాడని, సారా వ్యతిరేక పోరాటం, జీతగాళ్ల సమ్మె, కూలి రేట్ల పెంపు కోసం ప్రజలను ఏకం చేసాడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జన్ను సార్ క్రియాశీలకంగా పాల్గొన్నాడని తెలిపారు. ఒకవైపు రాజ్యం, శత్రువు దాడులు. మరోవైపు అనారోగ్య



సమస్యలు చుట్టుముట్టినా చలించకుండా మరణించేవరకు నమ్మిన సిద్ధాంతాలను వదిలించి వదిలిపెట్టకుండా విప్లవం కోసం పనిచేశాడని కొనియాడారు. జన్ను మరణం పీడిత ప్రజలకు, విప్లవోద్యమాలకు, పౌర, ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు.దేశంలో ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం పాసిస్టు విధానాలను వేగవంతం చేసిందని తెలిపారు. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీ నగరాన్ని ముట్టడిస్తే అడ్డుకున్న మోడీ ప్రభుత్వం. ఆరుగురు టెర్రరిస్టులను పహల్గాములోకి ఎలా అడుగుపెట్టనిచ్చారని, ఇప్పటివరకు దాడి చేసిన ఉగ్రవాదులను ఎందుకు అదుపులోకి తీసుకోలేదని, మోడీ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఆపరేషన్ సింధూర్ లో దాగివున్న అసలు నిజాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. యుద్ధోన్మాద విధానాలను విరమించుకోవాలని, ట్రంపు ప్రభుత్వానికి భారత సమాజాన్ని తాకట్టు పెట్టొద్దని అన్నారు. పహల్గాం ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పాసిస్టు బిజెపి ప్రభుత్వం హిందువులను రెచ్చగొట్టి మత రాజకీయాలను చేస్తున్నదని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలకు ఉపయోగపడే అన్ని చట్టాలను నిర్వీర్యం చేసిందని, ఆ స్థానంలో కార్పొరేట్ అనుకూల చట్టాలను తీసుకువచ్చిందని, దేశంలో నిరుద్యోగం, దారిద్రం, పేదరికం, ఆకలి, చావులు రాజ్యమేలుతున్నాయని వీటిని పరిష్కరించకుండా ప్రజల ఆలోచనలు పక్కదారి పట్టిస్తున్నదని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కామ్రేడ్ జన్ను అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, యువకులు, ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఇందూరు సాగర్, జ్వాలా వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, గజ్జి రవి, పుట్ట సత్తయ్య, పజ్జూరు ఉపేంద్ర, బొంగరాల నరసింహ, బివి చారి, మామిడి వెంకటేశ్వర్లు, బిరెడ్డి సత్తిరెడ్డి, ఏమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బూరుగు సత్తయ్య, సిలివేరు జానయ్య, అంబటి వెంకటేశం, ఆంజనేయులు, గద్దపాటి శంకర్, దేవయ్య, ఏనుగు సత్తిరెడ్డి, కల్లూరు అయోధ్య, మునుకు అనంతరెడ్డి, బండారు వెంకన్న, దైద ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# లింగ నిర్ధారణ చేసే మాఫియా పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త నకిరేకల్ మే 22

అనంతరం వారు మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్ యాదగిరి నిర్వాహకం నిండు గర్భిణి సూర్యాపేట అబార్షన్ కేసులో సంచలన విషయాలు వెలుగు చూశాయి, నకిరేకల్లో లింగ నిర్ధారణ జరిగినట్లు పోలీసులు గుర్తించారు, గర్భిణికి ఆర్ఎంపి యాదగిరి లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడబిడ్డ అని తెలిపారు, దీంతో అబార్షన్ కు సిద్ధమైంది, యాదగిరి సూచనలతో సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయగా అధిక రక్తస్రావంతో చనిపోయింది, విషయం బయటకు రావడంతో యాదగిరి పరారీలో ఉన్నాడు గతంలో యాదగిరి పైన పిడి యాక్ట్ కేసులు ఉన్నట్లు సమాచారం, విషయాలు చూశాయి,బలి నల్లగొండ జిల్లా నకిరేకల్ కేంద్రంగా నిండు గర్భిణులను లింగ నిర్ధారణ చేసి, ఆడపిల్లలు అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడి, ఆపరేషన్లు వికటిస్తుండంతో, నిండు గర్భిణుల ప్రాణాలను బలి తీసుకుంటున్న, హెల్త్ మాఫియాను పట్టుకోలేకపో తున్న హెల్త్ మాఫియాను, రూపుమాపలేక పోతున్న, వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా పోరాట సమితి పిఆర్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు, నకిరేకల్లో నిండు గర్భిణులను లింగ నిర్ధారణ చేసి, భ్రూణ హత్యలు కావించి, గర్భిణుల నిండు ప్రాణాలను బలిగొంటున్న మాఫియాను తక్షణం రూపు మాపాలి. నకిరేకల్ లో లింగ నిర్ధారణ, సూర్యాపేటలో ఆపరేషన్లు, ప్రాణం పోయిన తర్వాత ఖమ్మంలో డెడ్ బాడీ లభ్యత, ఇటువంటి క్రూరత్వానికి రాక్షసత్వానికి పాల్పడుతున్న హెల్త్ మాఫియా విషయంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం తీవ్రంగా వ్యవహరించాలని, ఇటువంటి అమానవీయ చర్యలను ఉక్కు పాదంతో భూస్థాపితం చేయాలని, ఇటువంటి మాఫియాల విషయంలో చూసి చూడనట్లు



వ్యవహరించే వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర జిల్లా ఉన్నతాధి కారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసు కోవాలని, ఇటువంటి ఘోర కలికి మరో నిండు మాలాలు బలికాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని నూనె వెంకట్ స్వామి కోరారు లోగడ భ్రూణ హత్యలపై కొరడా జలిపించిన వైద్య ఆరోగ్యశాఖ కొంత కంట్రోల్ లోకి తెచ్చిందికాని ఇటీవల అధిక మొత్తంలో డబ్బులు వస్తాయని హెల్త్ మాఫియా అతి రహస్యంగా ఈ కార్యాచరణను ఆర్ఎంపీలను ఉపయోగించి యధాతధంగా సాగిస్తోంది, ఈ చర్యలు అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి, ఈ హెల్త్ మాఫియా ఏ రూపంలో ఉన్న చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నాము.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జన్మోత్సవం



చిట్యాల రూరల్, మే 22, ప్రభాతవార్త :

హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలోని అన్ని ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ కు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. మండలంలోని గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, నేరడతో పాటు పలు గ్రామాల్లో హనుమాన్ జయంతిని వైభవంగా నిర్వహించారు. గుండ్రాంపల్లిలోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్ లతో పాటు పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏపూర్ రోడ్డులో గల ఆంజనేయ స్వామి ఆలయంలో పీపీఎస్ డైరెక్టర్ కుంభం పద్మభాషయ్యలతో పాటు కుటుంబ సభ్యులు



ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా వడ్డించారు. మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన గల శ్రీఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణం వేదమంత్రోచ్ఛరణలు, భక్తుల జై హనుమాన్.. జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తింది. ఉదయం విఘ్నేశ్వర పూజతో వేడుకలకు అంకురార్పణ చేశారు. గర్భగుడిలోని స్వామి వారిని అర్చకులు వల్లూరి నిఖిల్ శర్మ ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి పంచామృతాలతో అభిషేకం, అర్చనలు, ఆకుపూజలతో పాటుగా లక్షమల్లికాపుష్పార్చన, వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి ఇష్టమైన వడ ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించారు. పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొనగా పురోహితులు ఆశీర్వచనాలు అందజేసి, తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు నల్లగొండకు చెందిన కాటమికార్ హైమావతి, ఆమె కుమారుడు, కోడలు సాయినాథ్, రచనల సహకారంతో అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో సిరికొండ నవీన్ కుమార్, పురోహితులు వల్లూరి లక్ష్మీ నృసింహమూర్తి శర్మ, వల్లూరి నిఖిల్ శర్మతో పాటుగా పలువురు పురోహితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




# కాలానికి అనుగుణంగా బోధనా పద్ధతులు మెరుగుపరుచుకోవాలి: వీరేశం

నకిరేకల్. ప్రభాతవార్త .మే 22



నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ప్రతి ఉపాధ్యాయుడు తమ బోధనా పద్ధతులను కాలానికి అనుగుణంగా మెరుగు పరుచుకోవాలని అన్నారు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మేకల నాగయ్య, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, శితిదిళీ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, గాజుల. సుకన్య. శ్రీనివాస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వేముల



ప్రభాతవార్త నకిరేకల్ మే 22

ధర్మానికి, భక్తికి, శక్తి సామర్థ్యాలకు ప్రతీక హనుమంతుడు గురువారం నాడు హనుమాన్ జయంతి సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శ్రీ అభయ ఆంజనేయ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ విజయ ప్రదాత అభయ ప్రదాత అయిన ఆంజనేయుడు అందరికీ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఆశీర్వదించాలని కోరుకుంటూ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు, మార్కెట్ మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్, పాస్ చైర్మన్ బీరవోలు వెంకటేశ్వరరావు, గుడి ఆలయ చైర్మన్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు పూజల్లో పాల్గొన్నారు.

# టిడిపి నూతన కమిటీ ఏర్పాటు



గట్టుప్పల్,22మే,ప్రభాతవార్త:

గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్నె గ్రామంలో తెలుగుదేశంపార్టీ గ్రామశాఖ కమిటీని గురువారం మండల అధ్యక్షులు గడ్డం కృష్ణయ్య,కార్యదర్శి ఎండి పాషాల ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా కంపే శ్రీశైలం ఎన్నికకాగా,ఉపాధ్యక్షులుగా రావుల జంగయ్య,ప్రధాన కార్యదర్శిగా బదుల రమేష్‌లు నియామితులయ్యారు. కార్యదర్శులుగా మాదుగుల దేవేందర్,లింగంపల్లిమధు,పెట్టిగాల అలీఫ్, కందాల ప్రవీణ్,శిరస్సు సైదులు, కందాల మల్లయ్య,కోశాధికారిగా బదుద్ద వెంకటేశం ఎంపికయ్యారు. నూతనంగా ఎన్నికైన శాఖ నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయిలో పూర్తిగా శక్తివంచన లేకుండా పని చేస్తామని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదును నిర్వహించారు.ఇంటింటికీ తిరిగి సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు.ఈ సమావేశంలో పెట్టిగాల అంజయ్య,కంపే రాములు, పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22

శ్రీ భక్త భక్త ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా గురువారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా తెల్లవారుఝామునుండే పవచామృతాభిషేకములు, అభిషేకములు, సింధూర లేపనం, ఆకు పూజ, పూజార్చనలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, గ్రామస్థులు భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## అర్చకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్థులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22



ఎల్లారెడ్డిగూడెం మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలతో పాటు వారి పాడిపంటలు చల్లగా చూడాలని నిత్యము భగవంతుని ఆరాధిస్తూ ఉన్నటువంటి గ్రామ పురోహితుడు రెబ్బ శంకర్ శర్మకు స్థానిక నాయకులు గ్రామస్థులు అంతా కలిసి నూతన వస్త్రాలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నూతనంగా నిర్మితమవుతున్న ఆలయంలో హోమములు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22

నార్కట్పల్లి పట్టణానికి చెందిన గురిజా అశోక్ స్వామి నూతనంగా నిర్మాణం చేస్తున్న ఎల్లమ్మ దేవాలయంలో దర్వాజా నిలబెట్టే కార్యక్రమంలో భాగంగా జరిపి హక్షమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు నార్కట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, తొండలవాయి తాజా మాజీ సర్పంచ్ బింగి కొండయ్య యాదవ్‌లు. ఆలలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు

## నిరుపేదలకు అన్నదానం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22

విశ్రాంత ఉపాధ్యాయులు, మేధావి, కవి, రచయిత, నిరాడంబరుడు, నిస్వార్థ సమాజ సేవకుడు, మంచి మనసున్న ఆదర్శనీయుడు, జన భారతి సాహిత్య, సాంస్క ృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి, అఖిలభారత శ్రీశైల కుమ్మర శాలివాహన నిత్య అన్నదాన సత్రం శ్రీశైలం ఉప కోశాధికారి, చెరువుగట్టు దేవస్థానం మాజీ ధర్మకర్త, మండల, జిల్లా గౌరవ సలహాదారులు, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కార్యదర్శి రాధారపు భిక్షపతి మరియు మాజీ ఎంపీటీసీ, చెరువుగట్టు దేవస్థానం మాజీ ధర్మకర్త అయిన రాధారపు విజయలక్ష్మి దంపతులకు పెళ్లిరోజు సందర్భంగా భగవంతుడు వారికి ఆయురారోగ్యములు, అష్టైశ్వర్యములు, సుఖసంతోషాలు ప్రసాదించాలని, ఇలాంటి పెళ్లి రోజులు నిండు నూరేళ్లు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ టిఆర్‌కెఎస్ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు మండల కేంద్రంలో మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుపేదలకు అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములై వారికి అన్నదానం చేశారు. భిక్షపతి దంపతులకు పేదలు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22



హనుమాన్ జయంతి సందర్భంగా నార్కట్‌పల్లి పట్టణంలో గల శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో గ్రామస్థులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. పూజలు నిర్వహించిన వారిలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, మేడబోయిన శ్రీనివాస్, పసునూరి శ్రీనివాస్, ఖమ్మంపాటి రాములు, పసునూరి దయాకర్, బండారు శ్రీనివాస్, అమరవాజి రాములు, పసునూరి రమేష్, బిల్లకంటి శ్రీకాంత్, పర్రెపాటి యాదగిరి, కొప్పు ప్రవీణ్, కానుకుర్తి సంతోష్ భక్తులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22



మండలంలోని మాంద్ర గ్రామంలో నెలవై యున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం కనుల పండువగా శ్రీహనుమాన్ జయంతి ఉత్స వాలు జరిగాయి. కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యులు, హనుమాన్ భక్తిమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్స వాలలో భాగంగా ముందుగా గణపతి పూజ, పుణ్యాహా వాచనం, నవగ్రహ పూజ ,పంచామృత సిందూర అభిషేకం, హనుమాన్ చాలీసా పారాయణము, అష్టోత్తర శతనామావళి పూజ ,అర్చనలు తీర్థ ప్రసాదాలు పంపిణీ ,భజనలు పాటలుఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మల్లెబోయిన వెంకటేశ్వర్ల(అద్వాని), గురిజ రాములు, మెట్టురమేష్ ,శంకర్ ,నాగారాజు, గుండు ఉపేంధర్ ,వున్న వాసుదేవులు ,కుమ్మరికుంట్ల సత్తయ్య, ప్రజ్ఞాపురం మణికంఠ, గుండె దుర్గయ్య ,హనుమాన్ భక్తులు మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవగ్రహదేగవతల విగ్రహాల ఊరేగింపు

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 22

మండలంలోని షాపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు నవ గ్రహ దేవతా విగ్రహాలు గ్రామంలో ఊరేగింపు నిర్వహించనున్నందున భక్తులు స్వయంగా పాల్గొని ప్రతి ఇంటి నుండి బిందెడు నీరు పోసి కొబ్బరి కాయ కొట్టి స్వాగతం పలికి ధన్యులు కావలసిందిగా శ్రీశ్రీ కమలాద్రి లక్ష్మి నరసింహ్మా స్వామి దేవాలయ అనువంశిక ఆర్చకులు కారంపూడి నరసింహ్మాచార్యులు తెలిపారు. అదే విధంగా శుక్రవారం ససందర్భంగా కమలాద్రి లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పంచామృత అభిషేకం చేయనున్నామని ఆయన తెలిపారు. అక్కినేపల్లి లక్ష్మయ్య దంపతుల గోత్ర నామాలతో జరిపించే ఈ కార్యక్రమం సమయంలో పాల్గొన్న వారికి గోత్ర నామాలతో అభిషేకం చేయడం జరుగుతేందని తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించ బడతాయని, భక్తులు స్వయంగా పాల్గొని తరించాలని ఆయన కోరారు.

# నల్లగొండ వార్త

## రాష్ట్రంలో 12 ఇంటర్మీడియట్ గురుకులాలు ఏత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి:

నల్గొండ. ప్రభాతవార్త. మే 22



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ నల్లగొండలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తోంది. రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణాగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుంది. ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలి. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త



మే 22నాగార్జునసాగర్ లో హనుమాన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పైలాన్ కాలనీలోని సురికి హనుమాన్ దేవాలయంలో అర్చకులు పోచంబొట్ల శంకర్ శర్మ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామాలయంలో, పైలాన్ బజార్ లోని బాజారావు ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీపాద శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించగా, హిల్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో, కెనాల్స్ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి దేవాలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సురికి ఆంజనేయ స్వామి దేవాలయంలో, కెనాల్స్ కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ నాయక్, స్థానిక విజయపురి టౌన్ సి.ఐ శ్రీను నాయక్ ఎస్ఐ సంపత్, దేవాలయ కమిటీ దాసు, రామలింగేశ్వర రావు, అంకయ్య పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పెద్దవూర మే 22 ప్రభాత వార్త

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష ్యమని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న తమకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. సీఎం రిలీఫ్ ఫౌండ్ చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న తమకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు

# సెల్ ఫోన్ తో...... వెరైటీ మోసం....?జర...... జాగ్రత్త

- లావాదేవీల..... మాయాజాలం. - మనీ బదిలీ యాప్ తో బురడీ
- ప్రముఖ కంపెనీ యాప్ ల పేరిట మోసం చేస్తున్న యువకుడు
-యువకుడ్ని పట్టుకొని పోలీసులకు అప్పగించిన వైన్ షాప్ యాజమాన్యం

*గరిడేపల్లి, మే 22, ప్రభాతవార్త :*

టెక్నాలజీ పై పట్టు ఉండాలే కాని మోసం చేసేందుకు ఏది అనర్హం కాదని చాటి చెప్పే సంఘటన మండల కేంద్రమైన గరిడేపల్లి లో బుధవారం రాత్రి చోటుచేసుకుంది.... వివరాల్లోకి వెళితే మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒక యువకుడు ఒక ప్రముఖ కంపెనీ యాప్ ని వాడుతూ ఘరానా మోసానికి పాల్పడు తున్నాడు..... డబ్బును లావాదేవీలు చేసుకునే వీలును కేంద్ర ప్రభుత్వం కల్పించగా..... ఈ డిజిటల్ లావాదేవీలను కూడా కొంతమంది తమ తెలివితేటలను ఫణంగా పెట్టి సమాజాన్ని మోసం చేస్తూ డబ్బులు స్వాహా చేస్తూ బురడీ కొట్టిస్తున్నారు.... ఇదేమిటని అనుకుంటు న్నారా.... ఎవరా యువకుడు..... ఏమా కథ....చదవండి

ఈ గమ్మత్తైన సెల్ లావాదేవీల మాయాజాలం..... ఒక ప్రముఖ కంపెనీ పేరుతో ఉన్న యాప్ (ఒరిజినల్ యాప్ కాదు) ను సెల్ లో డౌన్లోడ్ చేసుకుని ఆ యాప్ ద్వారా డబ్బును లావాదేవీ అయినట్టు చూపిస్తూ ఘరానా మోసం చేస్తున్నారు... ఒక వ్యక్తి తన సెల్ లో ఉన్న యాప్‌ను ఉపయోగించి డబ్బులు పంపిస్తాడు. డబ్బులు పంపించినట్లు అతని సెల్ లో మనకు చూపిస్తాడు.... మన సెల్ కు రిసీవ్ అయినట్లుగా మెసేజ్ కూడా వస్తుంది...... కానీ అతను పంపించిన డబ్బులు మన బ్యాంక్ అకౌంట్లో జమ కావు.... ఎలా ఉంది ఈ మోసం.. అమ్మో.... అని అంటూ ఈ విషయం తెలిసిన వాళ్లంతా ముక్కున వేలేసుకుంటున్నారు.... ఇప్పటివరకు ఇలాంటి మోసాన్ని ఎప్పుడు చూడలేదు వినలేదు అని ఆశ్చర్యపోతున్నారు..... ఇప్పటివరకు ఇలా ఎంతమందిని మోసం చేసి డబ్బులు స్వాహా చేశాడు తెలియదు కానీ.... బుధవారం రాత్రి గరిడేపల్లిలోని ఒక వైన్ షాప్ లోకి ఆ యువకుడు వెళ్లి మద్యం తీసుకుని 1200 రూపాయలు మద్యం దుకాణ యజమానికి పంపించాడు. పంపించిన యువకుడు తన సెల్‌లో మనీ పంపించిన విషయాన్ని చూపించాడు.... మద్యం దుకాణ యజమానికి కూడా రిసీవ్ అయినట్లు మెసేజ్ వచ్చింది.... కానీ సదరు మద్యం దుకాణం యజమాని తన బ్యాంకు అకౌంట్లో జమ కాని విషయాన్ని గుర్తించి వెంటనే ఆ యువకుడిని నిలదీశాడు. ఆ యువకుడు పొంతనలేని సమాధానాలు చెప్పుండడంతో అనుమానం వచ్చిన మద్యం దుకాణం యజమాని సదరు యువకుడిని తీసుకొచ్చి పోలీసులకు అప్పగించారు.

అయితే ప్రాథమికంగా పోలీసులు జరిపిన విచారణలో ఈ లావాదేవీల మాయాజాలానికి సంబంధించిన విషయం చైన్ సిస్టం గా ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నట్లు సమాచారం. సదరు యువకుడ్ని పూర్తిస్థాయిలో విచారించి అతని సెల్‌లో ఉన్న యాప్ ఎక్కడ నుంచి డౌన్లోడ్ అయిందో, ఎవరు దాన్ని సృష్టించారో, ఇది అతనికి ఎలా లభ్యం అయింది అనే విషయాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. మొత్తానికి ఒక కొత్త తరహా మోసం గరిడేపల్లిలో బయటపడింది..... ఇవన్నీ చూస్తుంటే సెల్ వాడుతున్న ప్రతి ఒక్కరు లావాదేవీలు జరుపు తున్న ప్రతి వ్యాపారి అప్రమత్తంగా ఉండాల్సి న పరిస్థితులు కనిపిస్తున్నాయి అనేది వాస్తవం...

ఇది ఇంకా ఎంతమంది సెల్ లో ఈ మాయ జాలం చేసే ఆప్‌ను వాడుతున్నారో కూడా పోలీసులు విచారణలో తేల్చనున్నారు..... ఏది ఏమైనప్పటికీ ఇప్పటినుంచి ఎవరైనా మనకు డబ్బులు సెల్ ద్వారా పంపిస్తే రిసీవ్ మెసేజ్ కాకుండా మన బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి జమ జరిగిందా లేదా అనేది చూసుకోవాలి, లేకపోతే ఇదిగో ఇలాగే మోసపోయి డబ్బులు పోగొట్టు కోవటం ఖాయం అనటానికి గరిడేపల్లిలో జరిగిన సంఘటన అద్దం పడుతుంది. లావా దేవిల పేరుతో మోసం చేసిన ఆ యువకుడిని విచారిస్తే ఇంకా ఎన్ని నిజాలు బయటికి వస్తాయో వేచి చూడాల్సిందే..... మరి.ఈ సంఘటనపై ఎస్సై నరేష్ ను వివరణ అడగగా జరిగిన విషయం వాస్తవమేనని ఆ యువకుడిని విచారించిన అనంతరం వాస్తవాలు వెల్లడిస్తామని తెలిపారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



*తుర్కపల్లి ,మే 22 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం నుండి ప్రధాన చౌరస్తా వరకు హనుమాన్ ర్యాలీని గ్రామస్తులు, భక్తులు, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శోభాయాత్రకు సహకరించిన దాతలు గుండెబోయిన భరత్, పిడుగు ప్రశాంత్ ,బోయిని కిరణ్, డొంకెన వంశీ, పల్లె శివప్రసాద్, పిడుగు వెంకటేష్ ,ఆకుల సాయిరాం, పాముల బాలకృష్ణ, వంగాల ఉదయ్ కుమార్, బొల్లారం కిరణ్ కుమార్, బింగి బాలయ్య, ఆకుల భాస్కర్ ,నాగపురి యాదగిరి, తిప్పారం నాగేష్ ,కళాశికం బాను లతా, కసిర బోయిన శివకృష్ణ ,ఎల్ జె అయ్యంగార్ బేకరీ, తలారి నరేష్, ఆకుల బాలరాజు, తలారి రాజు, కళాసికం సునీల్, పబ్బోజు రఘురాములు, బోయిని శశి కుమార్, మడిగే వెంకటస్వామి, ఉప్పల భాస్కర్, పిట్టల మహేష్, పబ్బోజు విష్ణు చారి, గుడిమెట్ల లీల ఆదినారాయణ రెడ్డి ,హనుమాన్ స్టీల్ సిమెంట్ షాప్, కోట కార్తీక్, ఎడపల్లి మహేష్, ఆకుల భాస్కర్, ఖలీల్ ,డాక్టర్ సత్యం, సోమోల కరుణాకర్, గంగారబోయిన శివ, బోయిని తరుణ్ ,గంగరబోయిన కార్తీక్, శంకర్, కందుకూరి నరేష్, సామల నర్సింలు, సుంకి శివ, బోయిని సంతోష్ ,ఆకుల బాలరాజు, పసుపునూరి మహేష్, యాసల్ల తేజ ,తదితరులు ఉన్నారు

# ఐలయ్య గురించి మాట్లాడే హక్కు కర్రె కు లేదు



*ఆలేరు మే 22 ప్రభాతవార్త*

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురించి మాట్లాడే నైతిక హక్కు కర్రే వెంకటయ్యకు లేదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, మండల పార్టీ అధ్యక్షుడు కొండరాజు వెంకటేశ్వర రాజు లు ఆరోపించారు. గురువారం ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.ఆలేరు నియోజక వర్గం లో దాదాపు 150 చెరువులు నింపి ఆలేరు పంట పొలాలను సస్యాశామలం చేసి రైతుల కండ్లలో ఆనందాన్ని చూస్తుంటే ఆలేరు రైతులు బి ఆర్ ఎస్ పార్టీ కి ఎక్కడ దూరం అవుతారో అని వ్యక్తి గత దుషనలు చేస్తున్నావ్ మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లోమాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్,ఏ ఎం సీ డైరెక్టర్ ఎగిడి యాదగిరి, ఎంఎస్.విజయ్ కుమార్, కుళ్ళ నర్సింహులు, మన్నే సంతోష్,జుకంటి సంపత్, కలకుంట్ల లోకేష్, ఎగ్గిడి మల్లయ్య,వల్లపు ఉప్పలయ్య,ఎండీ,గౌస్,దూసరి ఆంజనేయులు, సుక్క రామస్వామి,వెళ్ళ నవీన్,కంసాని మహేష్, కాసుల భాస్కర్, యాదగిరి, ఎండీ జావీద్, ఎండీ బాబా,సుంకరి విక్రమ్,విద్య సాగర్ రెడ్డి,సంగి రాజు,అందె అఖిల్, కోనాపురం కర్ణాకర్,, కర్ణాకర్,కృష్ణమూర్తి, కాంతి నాగరాజు, లగ్గని కుమార్,రాజు, ఇమ్రాను, పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన పవన పుత్రుడి జన్మదిన మహోత్సవాలు

*నేరేడుచర్ల మే 22 ప్రభాతవార్త*

పవన పుత్రుడుశ్రీరామదూత హనుమాన్ జన్మదిన మహోత్సవాలు నేరేడుచర్ల పట్టణము మండలంలో అంబరాన్నంటాయి, నేరేడుచర్ల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం, శివాలయం, పాత నేరేడుచర్ల లోని అభయాంజనేయ స్వామి దేవాలయాలలో స్వామి వారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. అందంగా ఆకర్షణీయంగా ముస్తాబు చేసిన దేవాలయాలలో వేద పండితులు తెల్లవారు జామునుండే స్వామి వారికి అభిషేకాలు, తమలపాకులతో ఆకు పూజల తదితర పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు పాత నేరడుచర్ల ఆంజనేయస్వామి దేవాలయం నుండి కాషాయ జెండాలు చేత బూని పట్టణంలోని పలు వీధుల్లో భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జైశ్రీరామ్.. జై జై



శ్రీరామ్... జై హనుమాన్ జై జై హనుమాన్ నామ స్మరణలతో పట్టణం మార్మోగింది. పట్టణ మంతా కాషాయ జెండాలు అలంకరించడంతో నేరేడుచర్ల పట్టణం కాషాయమయమైంది. శ్రీ కోదండ రామాలయంలో వేద పండితులు మొలుగు శ్రీనివాసచార్యులు, ఆలయ పూజారి ఆమంచి ఉపేంద్ర శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, సుందరకాండ శ్రీనివాసచే హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించగా ఆలయం మొత్తం భక్తులతో కిటకిటలాడింది, హనుమాన్ చాలీసా అనంతరం తీర్థప్రసాదాల తో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆలయ పూజారులు ఓంకార్, శివప్రసాద్ శర్మల ప్రత్యేక అభిషేకాలు విశేష అలంకరణ 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ అని నిర్వహించారు, మండలంలోని సోమప్ప దేవాలయ సమీపంలోని పురాతన భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీపాదశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు, ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి కావలసిన ఏర్పాట్లను

# ఆకాలవర్షాలతో విద్యుత్‌శాఖ కు అపారనష్టం

*హుజూర్‌నగర్ రూరల్,మే22,ప్రభాతవార్త:*

గత రెండు రోజులుగా మండ లంలో కురుస్తున్న ఆకాలవర్షాలతో విద్యుత్ శాఖకు అపారనష్టం వాటిల్లింది. బుధవారం మద్యాన్నం నుంచి గురువారం ఉదయం వరకు ఉరుములు మెరుపులు తో వీచిన గాలి దుమా రానికి మండలంలో చాలా చోట్ల విద్యుత్ స్తంభాలు, ట్రాన్సు ఫార్మర్లు, కండక్టర్ వైర్లు



దెబ్బతిన్నాయి.పలు గృహాల్లో విద్యుత్ ఉపకరణాలు కాలిపోయాయి. మండలంలో ని పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా కు అంతరాయం ఏర్పడింది.అర్ధరాత్రి నుంచి విద్యుత్ అదికారులు తమ సిబ్బంది తో కలిసి దెబ్బతిన్న విద్యుత్ స్థంబాలను,కండక్టర్ వైర్లును,ట్రాన్సు ఫార్మర్లు ను మార్చివేసి విద్యుత్తు సరఫరా పునరుద్దరించినట్లు విద్యుత్‌శాఖ ఏఈ బూర వెంకట రామ్‌ప్రసాద్ తెలిపారు.మండల వ్యాప్తంగా100 కెవి 4 ,63 కెవి 1,25 కెవి 2 ,10 కెవి 2 మొత్తం 9 ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోయాయని సుమారు రూ 14 లక్షల మేర నష్టం వాటిల్లనట్లు తెలిపారు.విద్యుత్తు పునరుద్దన పనుల్లో ఏడిఈ నాగిరెడ్డి ,లైన్‌మెన్లు ,హెల్పర్ లు, సిబ్బంది ఉన్నారు.

# పాలన చేతకాక కెసిఆర్ కు నోటీసుల వేధింపులు

## పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు

*హుజూర్ నగర్ టౌన్, , ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక పాలన చేతకాక ప్రతిపక్ష నేత కేసీఆర్ ను వారి కుటుంబ సభ్యులను వేధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన నోటీసులు కక్ష సాధింపు చర్యలేనని విమర్శించారు. తెలంగాణ తొలి ప్రభుత్వం తో రాష్ట్రాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసిన మాజీ సీఎం కేసీఆర్ ను తెలంగాణ ప్రజలు



గుర్తుతెచ్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించి తప్పు చేశామని బాధపడుతున్నారని అన్నారు. 50 లక్షల ఎకరాల పంట పొలాలకు నీరుచ్చే గొప్ప సాగునీటి ప్రాజెక్టు కాళేశ్వరం మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందని అవగాహన లేకుండా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రతిపక్ష నేతను, బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం సరైన వైఖరి కాదన్నారు. మంత్రి ఉత్తమ్ కు కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత ఖర్చు చేశారు, ప్రాజెక్ట్స్ లక్ష్యం మీద పూర్తి అవగాహన ఉన్నదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మంత్రులు అసత్య ప్రచారా లతో తమ ప్రభుత్వ లోపాలను ప్రతి పక్ష నేతలపై రుద్దుతూ కాలం వెళ్ల దీస్తున్నారని అన్నారు. ఈసారి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రామని తెలు సుకున్న సీఎం రేవంత్,మంత్రి వర్గం కాంగ్రెస్ నేతలు అందిన కాడికి రాష్ట్ర ఖజానాను, ప్రజల సొమ్ము దోచు కుని దాచుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు, బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్ గౌడ్ పాల్గొన్నారు..

# చేయూత పెన్షన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

*జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. మిర్యాలగూడ. మే 22 ప్రభాతవార్త:*

వివిధ కేటగిరీల కింద మంజూరైన సామాజికభద్ర త చేయూత పెన్షన్ ల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం స్థానిక కళా భారతి లో చేయూత పథకం పై నిర్వహించిన నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ వృద్ధాప్య, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల, చేనేత, గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత పథకంలోని సామాజిక భద్రత పెన్షన్ల వివరాలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శుల లాగిన్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారు, వివిధ కారణాలతో బయోమెట్రిక్ పడని వారి కి మాత్రమే పంచాయతీ కార్యదర్శి వారి బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లు చెల్లించాలని, శాశ్వతంగా వలస వెళ్లిన వారు ఇతర పెన్షన్లను బయోమెట్రిక్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు డ్రా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మూడు నెలలకు మించి శాశ్వతంగా వలస వెళ్లినవారు, చనిపోయిన వారు, ఇతర కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి అంతర్జాలంలో అప్డేట్ చేయాలన్నారు. ప్రత్యేకించి వృద్ధాప్య పెన్షన్లు చనిపోయిన వారి పేర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి అంతర్జాలం జాబితా నుండి తొలగించాలని, ఒకవేళ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు ఉంటే ఆ వివరాలను స్పష్టంగా పేర్కొన్నారని ఆదేశించారు. జిల్లాలో సుమారు 29 వేల పెన్షన్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో పరిశీలించి చనిపోయిన వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడం, వృద్ధాప్య పెన్షన్ దారు చనిపోతే వారి స్థానంలో భార్య లేదా భర్తకు పెన్షన్ మంజూరు చేయడంతో ఆ సంఖ్య 2 వేల కి వచ్చిందని తెలిపారు. ఈ వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు అంతర్జాలంలో అప్డేట్ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో మరణ రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని, రానున్న మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రానున్న వర్షాకాలం సీజన్ లో వనమాసో త్సం కింద మొక్కలను నాటేందుకు అవసరమైన స్థలాన్ని గుర్తించడం తో పాటు మొక్కలను పెంచేందుకు 2025 26 సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణను రూపొందించి సమర్పించాలన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు మరుగుదొడ్లను మంజూరి చేయడం జరుగుతదని, అలాగే ప్రతి ఇంట్లో, ప్రభుత్వ సంస్థల్లో సోక్ ఫిట్ నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. చేయూత పెన్షన్లు అర్హత, నియమ, నిబంధనలు, పెన్షన్ల పంపిణీలు పంచాయతీ కార్యదర్శులు పాటించవలసిన నియమాలు, అథ ం టికేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, డి ఆర్ డి ఓ పథక సంచాలకులు ఎడవల్లి శేఖర్ రెడ్డి, రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ సంచాలకులు గోపాల్ రావు, ఇన్చార్జి జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ యూసఫ్, ఎంపీడీవోలు శేషగిరి శర్మ, కున్ రెడ్డి విజయ కుమారి. మాతంగి రమేష్. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*మిర్యాలగూడ, మే 22 ప్రభాతవార్త*




హనుమాన్ జయంతి పురస్కరించుకొని గురువారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఆంజనేయస్వామి దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. పట్టణంలోని మెయిన్ బజారు భక్తాంజ నేయ స్వామి దేవాలయానికి మిర్యాలగూ డ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేకంగా అలంకరించిన స్వామి వారి ఉత్స వమూర్తిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తికి శక్తికి ప్రేరణగా హనుమంతుడుని కొలుచు కుంటామన్నాం ఈ సందర్బంగా ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఎన్నెస్పీ క్యాంపు సీతారామ మందిరం నుంచి సాగర్ ప్రధాన రహదారి పై రౌండ్ వరకు హనుమాన్ శోభా యాత్ర ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ, ఉత్స వ కమిటీ ల సభ్యులు పాల్గొన్నారు

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి జయంతి

*నిడమనూరు ప్రభాతవార్తమే 22*

మండల కేంద్రంలోని అభయ ఆంజనేయస్వామి జయంతి వేడుకను గురువారం ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉదయం గణపతి పూజ 9 గంటలకు పుణ్యా ఆవాచనము, నవగ్రహ ఆరాధన, ఉమా కార్యక్రమం, అలంకరణ పూజలు నిర్వహించడం జరిగింది ఆ తర్వాత 12 గంటల 30 నిమిషాలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భక్తులు అత్యధిక సంఖ్యలో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అభయాంజనేయ కమిటీ నిర్వహించడం జరిగింది. పాల్గొన్న వారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మే రెడ్డి వెంకట్ రెడ్డి, మే రెడ్డి అనిల్ రెడ్డి మే రెడ్డి వెంకట్ రాహుల్, ఉన్నం చిన్న వీరయ్య ప్రభాకర్, వెంకన్న,, కళ్ళు పురుషోత్తం రెడ్డి అలుగుబెల్లి వెంకట్ రెడ్డి జాజం పి రయ్య సత్యనారాయణ రెడ్డి బొల్లం బాలయ్య, బొల్లెపల్లి యాదగిరి చాపల యాదగిరి రెడ్డి వెంకటయ్య, రాంబాబు సత్యనారాయణ కంచనపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*

)అకాల వర్షాలు కురుస్తున్న దృష్ట్యా వరి ధాన్యం సేకరణను మరింత వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో అకాల వర్షాలు, వరి ధాన్యం కొనుగోలు, ఖరీఫ్ సీజన్ సన్నద్ధం అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీ.ఎస్ మాట్లాడుతూ, మరో రెండు, మూడు రోజుల పాటు అకాల వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఖరీఫ్ సీజన్లో అవసరమైన విత్తనాలు, ఎరువులు ముఖ్యంగా యూరియా కొరత లేకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలు, వాగుల వైపు ఎవరు వెళ్లకుండా భద్రతా చర్యలు చేపట్టాలని, ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చూడాలన్నారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా వారికి భరోసా కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు సమకూర్చాలని, ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి నకిలీ, నిషేధిత విత్తనాలు, క్రిమి సంహారక మందులు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో నకిలీ విత్తనాల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 2,89,063 ఎమ్టిఎస్ ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని 25,000ఎమ్టిఎస్ ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిందని, త్వరగా అట్టి ధాన్యాన్ని కూడా కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. నిన్న వచ్చిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి మిల్లర్లకు పంపడమైనదని కలెక్టర్ తేజస్ సీఎస్కు వివరించారు.జిల్లాలో ఎరువులు విత్తనాలు స్టాకులు సరిపోను అందుబాటులో ఉన్నవని తెలిపారు జిల్లాలో టాస్క్ ఫోర్స్ మీటింగ్ కండక్ట్ చేయడం జరిగిందని తెలిపారు కల్తీ విత్తనాలు రాకుండా అన్ని పటిష్ట చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, , జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు ప్రసాద్, డీసీఓ పద్మ, పిడి మెప్మా రేణుక సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డి.ఎస్.పి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

సూర్యాపేట డిఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ప్రసన్న కుమార్ గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్కు మొక్కను అందజేశారు. సైబరాబాద్ ఉమెన్ సేఫ్టీ రింగ్ నుండి బదిలీపై ప్రసన్నకుమార్ సూర్యాపేట వచ్చారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

*మిర్యాలగూడ, మే 22 ప్రభాతవార్త*




మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని భారతీయ మహిళా సమైఖ్య మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షురాలుదాసర్ల దురమ్మ, ప్రధానకార్యదర్శి ఎర్రబోతు పద్మలు అన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ మహిళా సమైక్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలనుద్దేశించి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు స్వేచ్ఛ స్వతంత్రాలు రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎస్కె షమీమ్, సహాయ కార్యదర్శి సులోచన, పట్టణవర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మకొండ అంజమ్మ, కార్యవర్గ నాయకురాలు మచ్చ శైలజ, సిపిఐ సహాయకార్యదర్శిపోలేపల్లి ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం.

*త్రిపురారం.ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటల పెంపకానికి ఆసక్తి గల రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి తెలిపారు. గురువారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులతో పాటు( 5 ఎకరాల లోపు ఉన్న ) సన్న, చిన్న కారు నీటి వసతి ఉన్న రైతులు పూర్తి రాయితీతో అందించే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకంలో ఉపాధి హామీ పథకం ద్వారా బత్తాయి, నిమ్మ, మామిడి, తైవాన్ జామ, డ్రాగన్ ఫ్రూట్స్, సీతాఫల్, సపోటా, మామిడి, కొబ్బరి బ్లాక్, బండ్ పౌంటేషనులకు మూడు సంవత్సరాల నిర్వహణ బాధ్యతతో ఉపాధి హామీ పథకం ద్వారా పథకం అమలుకు నిధులు అందించనున్న ట్లు తెలిపారు. ఆమె వెంట ఏపీవో శ్యామల తదితరులున్నారు.



## ఆంగ్ల బోధనలో నైపుణ్యం పెంచుకోవాలి

మిర్యాలగూడ. మే 22 ప్రభాతవార్త ఉపాధ్యాయులంతా ఆంగ్ల బోధనలో నైపుణ్యం పెంచుకోవాలని డిఆర్పీ నూనె సుదర్శన్ అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని జి.ప బాలికల ఉన్నత పాఠశాల యందు నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణను ఆయన సందర్శించి మాట్లాడారు. మాతృ భాష తెలుగుతో పాటు తరగతిగదిలో ఆంగ్లం లోను పాఠ్యంశాలు బోదించడంలో ఉపాధ్యయులు సంసిద్ధులు కావాలన్నారు. అందుకు అవసరం అయిన సలహాలు సూచనలు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధనకు ఉపాధ్యాయులు ఆ దిశగా తమ నైపుణ్యాలను పెంపొందించుకొనేలా అందిస్తున్న శిక్షణలు సద్వినియోగం చేసుకోవాన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు కూడా సులభంగా ఆంగ్ల భాష నేర్చుకొనే విధంగా బోదనాభ్యసన ప్రక్రియలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాలు నాయక్ ఆర్పీలు గులాం అహ్మద్, మక్బూల్ అహ్మద్, మచ్చ రఘు, సాగరయ్య, సైది రెడ్డి, తులసిరాం, అంబటి శ్రీను, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

*గరిడేపల్లి, మే 22, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి తోమాల సేవ తోపాటు పుట్టినరోజు సందర్భంగా సహస్ర మామిడి పండ్ల తో అభిషేకం నిర్వహించారు. మహిళా భక్తులు హనుమాన్ చాలీసా ను పఠించారు. ఈ సందర్భంగా యువకులు, హనుమాన్ భక్తులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, ఆలయ కమిటీ చైర్మన్ మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. గరిడేపల్లి తో పాటు మండలంలోని గడ్డిపల్లి, కల్మలచెరువు, గారకుంట తండా తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, గెల్లి సతీష్ కుమార్, మారుతి నగర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ పూజారులు సుదర్శన శ్రీనివాసచార్యులు, రాజన్ ఆచార్యులు, సీతారాం ఆచార్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నిధుల మంజూరుకు తుమ్మల హామీ



*హుజూర్ నగర్ టౌన్, మే 22, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం కావలసిన నిధులు మంజూరు చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫ రాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి నివాస గృహంలో జరిగిన హుజూర్ నగర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాలకమండలి సభ్యులచే నిర్వహించి న సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ మార్కెట్ యార్డులో అవసరమైన అంతర్గత రోడ్లు, గోదాముల మరమ్మతులు, నిర్మాణం కు నిధులు మంజూరు చేయడంతో పాటు నియోజక వర్గంలోని మఠంపల్లి లో కోల్డ్ స్టోరేజీ గోడౌన్ నిర్మించడానికి, పశువుల సంత ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అలాగే నియోజకవర్గం లోని మేళ్లచెరువు, చింతలపాలెం మండల కేంద్రాల్లో నూతన గోదాంల ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వారికి మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమకుమార్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ ముఖ్ రాధిక అరుణ్ కుమార్, వైస్ చైర్మన్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి, నాగుల్ మీరా, లచ్చు మల్ల నాగేశ్వరావు, ఇతర పాలక మండలి సభ్యులు ఈడుపు గంటి సుబ్బారా వు, అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## తండాలో ఘనంగా హనుమాన్ జయంతి

*నేరేడుచర్ల మే 22 ప్రభాతవార్త*



పాలకవీడు మండలం బెట్టే తండ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ ఆలయంలో మాజీ జెడ్ పి టి సి, మాలోత్ బుజ్జి మోతిలాల్, మాజీ సర్పంచ్ మాలోత్ మోతిలాల్ నాయక్ ల ఆద్వర్యంలో ఆలయ పూజారి వెంకన్న ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సుమారు రెండువేల మంది భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ చేశారు, ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని హనుమాన్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ అధికారి బాణోత్ సోమ్లు, కాంగ్రెస్ నాయకులు బండవత్ నగేష్, బండవత్ శ్రీను, నాని, కిషన్, నాగేశ్వ్రరావు, శివాజీ, విక్రమ్, హతిరాం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

*మేళ్లచెరువు మే 22 ప్రభాతవార్త*

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవ కార్యక్రమాలు, అభిషేకములు, హారతులు, శ్రీదత్తాత్రేయస్వామి వారికి సహస్ర నామ అర్చనలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఒంటెద్దు

*హుజూర్‌నగర్‌టౌన్ మే 22 ప్రభాతవార్త*



హుజూర్ నగర్ పట్టణంలోని పలు కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి గురువారం పరామర్శించారు. ఇటీవల తాటిచెట్టు మీద నుండి జారిపడి మరణించిన నర్సింగ్ ధనమూర్తిగౌడ్ ఇంటికి వెళ్లి ధనమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. అనంతరం యాక్సిడెంట్‌లో గాయపడిన 10వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జడ అంజి యాదవ్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు కెఎల్ఎన్. రెడ్డి, రాంశెట్టి రాము, కోలపూడి చంటి, ఎస్‌కె. రహీమా, పారేపల్లి నర్సింహారావు, పొనుగుపాటి ఉష, జక్కుల వెంకటేష్, బుర్రా నరేష్, పొనుగుపాటి విజయ్, ముస్తాఫా, ఇర్నియా పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌ని విమర్శించే స్థాయి ఒంటెద్దుకు లేదు

*హుజూర్‌నగర్‌టౌన్ మే 22 ప్రభాతవార్త*



ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేస్తు రాష్ట్ర అభివృద్ధితోపాటు , నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత ఒంటెద్దు నర్సింహారెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. గురువారం మాట్లాడుతూ మంత్రిపై ఒంటెద్దు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం లక్షల కోట్లు ఖరుచ్చ చేసి కోట్లు దండుకున్న బిఆర్ఎస్ మంత్రులు ఒక ఎకరానికి కూడా నీళ్ల ఇవ్వలేదనే విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. నీటి పారుదలశాఖ మంత్రిగా వరి దిగుబడిలో తెలంగాణను నెం.1స్థానంలో ఉంచిన ఘనత మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిది అన్నారు. పేదలందరికీ కడుపు నింపేందుకు 6 కేజీల సన్నబియ్యం దేశంలో ఎక్కడా లేని విధంగా అందిస్తున్న విషయం తెలుసుకోవాలన్నారు. మంత్రిని విమర్శించడం సూర్యుని మీద ఉమ్మివేసిన చందంగా ఉంటుందని గుర్తు చేశారు. విమర్శలు మాని అభివృద్ధిపరమైన సూచనలు, సలహాలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని బిఆర్ఎస్ నేతలను కోరారు.

## గోవిందపురం అభివృద్ధికి సహకరించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మే 22 ప్రభాతవార్త*



పట్టణంలోని గోవిందపురం ప్రాంత అభివృద్ధి కోసం నిధులిచ్చి అభివృద్ధి చేయాలని గోవిందపురం వాసి సిఐ సురేష్‌బాబు గురువారం హైద్రాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి కోరారు. గోవిందపురంలో చాలా మంది రెక్కాడితే డొక్కాడే కుటుంబాలు ఉన్నాయని వారికి ప్రభుత్వపరమైన సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ప్రభుత్వ రుణాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. వార్డులో అనేక చోట్ల రోడ్లు మరమ్మతులు చేయాలని, అలాగే గోవిందపురం రహదారిలో నిర్మిస్తున్న బ్రిడ్జ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించి దశలవారీగా అభివృద్ధి చేసేలా చూస్తానని, సంక్షేమ పథకాలలో స్థానికులకు ప్రాధాన్యత




## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





*హుజూర్‌నగర్ రూరల్,మే22,ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలం లో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలుఅభిషేకాలు, హనుమాన్ చాలీసాపారాయణం నిర్వహించారు. గోపాలపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో వేకువజామున సుప్రభాతసేవ, తోరణఅలంకరణ, మన్యుసూకాభిషేకము, స్వామివారికి లక్షనాగవల్లి దళాలతో సహస్రనామార్చన ఘనంగా నిర్వహించారు. అనంతరం సువర్చల సమేత శ్రీ ఆంజనేయస్వామి వార్లకు శాంతికళ్యాణము జరిపారు. తదుపరి ఆరగింపు, మంగళాశాసనం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. హనుమాన్ జయంతి సంధర్భంగా రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధానకార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, హుజుర్‌నగర్ పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి. కాంగ్రేస్ నాయకులు చీకూరి అంజయ్య, చీకూరి మల్లికార్జున్, కాల్వ వెంకటేశ్వర్లు, కొత్తూరు క్రాంతి లు స్వామివారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో టి వెంకటచలపతి, అర్చకులు అలహరి నరిసింహాచార్యులు, మూడుంబై అన్వేష్‌కుమార్ చార్యులు, సిబ్బంది, భక్తులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనములు

*మేళ్లచెరువు మే 22 ప్రభాతవార్త*

స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ రైతులు జీలుగు విత్తనము లను 50శాతం రాయితీపై పొందాలని కోరారు. మేళ్లచెరువు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జీలుగు విత్తనములు తీసుకోవాలని, పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్‌ను అందజేయాలన్నారు. జీలుగు, జనుము, పిల్లిపెసర, పచ్చిరొట్ట విత్తనములను భూమిలో చల్లుకొని పూతదశలో లేదా 45 రోజుల్లో భూమిలో కలియదున్నాలని కోరారు. దీనివలన ఎరువులు, పురుగు మం దులు వాడకం తగ్గుతుందని, పంటలు అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు.

## అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామి కళ్యాణం

*మేళ్లచెరువు మే 22 ప్రభాతవార్త*



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి కార్యక్రమాల్లో భాగంగా శ్రీసువర్చల ఆంజనేయ స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గణపతి ఆరాధన, పుణ్యాహావచనం, కంకణధారణ, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, పట్టువస్త్రాల సమ ర్పణ, జిలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, మంగళహారతులు, పల్లకీసేవలు, విశేష అభిషేకములు, అర్చనలు, పూజలు, మహా అన్నప్రసాద వితరణ, దైవ నామ స్మరణ భజనలు, కీర్తనలు, కళ్యాణ కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృ ష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్‌తోపాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. స్థానిక శ్రీసీతారామ ఆలయంలో, పురాతనమైన ఆరోగ్య ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలోహను జయంతి ఉత్సవా లు జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచారు ్యలు, చెట్లూరి వా సుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ వేడుకలు

*రాజాపేట, మే 22 ప్రభాతవార్త*

సకల దేవతా నిలయమైన రాజాపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురువారం శ్రీ ఆంజనేయ స్వామి వారి జన్మోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయంగా, ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలను ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలో, విద్యుత్తు దీపాలు, పచ్చని తోరణాలతో అలంకరి0చారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, శాశ్వత బియ్యం దాత పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతుల సహకారంతో, దాతల ప్రోత్సాహంతో ఆలయ ట్రస్ట్, అభివృద్ధి, సేవా కమిటీ సభ్యులు భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గణపతి పూజ, స్వస్తివాచనం, కలశ స్థాపన, శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకములు, మాన్య సూక్త అభిషేకములు, సింధూర లేపనం, అష్టోత్తర శత నాగవల్లి దలార్చన, వడమాల సమర్పణ, మంగళహారతి, మంత్రపుష్పం, సాముహిక హనుమాన్ చాలీసా పారాయణం, మన్యు హోమం, పూర్ణాహుతి, మహా నైవేద్య నివేదన, మహదాశీర్వచనము, పల్లకి సేవ ప్రత్యేక భజన కార్యక్రమాలు అన్న ప్రసాద వితరణ జరిగాయి. దాతలు అన్న ప్రసాదానికి అవసరమైన బియ్యం దాత పుల్లూరు ఉపేందర్ సూర్యకళ పుణ్య దంపతులు, డాక్టర్ భోగ దివాకర్ లత, ఆంజనేయ స్వామి వారికి వడమాల సమర్పణ రంగ నర్సింలు లక్ష్మి ్మ, రావి శంకర్ నాగమణి, నంగునూరు సత్యనారాయణ జగదాంబ, ప్రముఖ న్యాయవాది గొట్టిపాముల సాయి సోదరీలు, సోమసాని చంద్రమోహన్ శ్రీలత, సాయంత్రం అల్పాహార దాత వంసాని రాజమల్లయ్య హంస దంపతులు సహకరించగా




రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, నంగునూరు రాజు, సోమయ్య బుడమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు, పెద్ది సంతోష్, పుల్లూరు శ్రీనివాస్, గంగిశెట్టి రాజు, నాళ్ల శేఖర్, బిర్రు సుదర్శన్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసిన తహసిల్దార్ : హనుమాన్ జయంతి సందర్భంగా రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గురువారం తహసిల్దార్ ఇందిరాకర్ అనిత ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ తాసిల్దార్ ను సత్కరించారు. ఆర్ఐ రమేష్, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు

## యాదగిరి గుట్ట వార్త



# ఆలేరులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక అవస్థలు అనారోగ్యం ప్రమాదాలు



*ఆలేరు, మే 22 ప్రభాతవార్త*

ఆలేరు మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో అక్కడి ప్రజలు అవస్థలు పడుతూ అనారోగ్యాల పాలవుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఆలేరు మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఆర్ఓబి రహదారి పక్కన ఈ పరిస్థితి నెలకొంది. దాదాపు పది కుటుంబాలు ఈ సమస్యను ఎదుర్కొంటూ అవస్థలు పడుతున్నారు. తమ గోడును అధికారులకు విన్నవించినప్పటికీ పరిష్కారం కావడం లేదని మీడియా ద్వారా ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు. గత సంవత్సరం నుండి మురికి కాలువ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పాదాచారులు, వాహన చోదకులు అవస్థలు పడుతూ ప్రమాదాలకు గురయ్యారని అనసూయ అనే వృద్ధురాలు కాలు విరిగిన సంఘటన కూడా అధికారులకు గుర్తుచేసినట్లు చెప్పారు. దీంతోపాటు బొట్ల మహేందర్ తల్లి మృతి సందర్భంగా దహన సంస్కారాల కు వెళ్లే సమయంలో అనేక ఇబ్బందులు పడడంతో పక్కనే ఉన్న గోడను కూలగొట్టాల్సి వచ్చిందని వారు చెప్పారు. సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, కలెక్టర్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో చింతకింది ప్రకాష్, ఎలగందుల విజయ్ కుమార్, బొట్ల మహేందర్, అల్వాల యాదగిరి, అనసూర్య, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు గుర్తింపు కార్డులకు సద్వినియోగం చేసుకోవాలి



*ఆలేరు మే 22 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు గుర్తింపు కార్డుల ను సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం ఆలేరు మండల కేంద్రం బహదూర్ పేట, కొల్లూరు గ్రామాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభూమి ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం తప్పనిసరి అని, ఆధార్ కార్డు, ఆధార్ కార్డు నెంబర్ లింక్ అయిన ఫోన్ నెంబర్ అయి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఓ శాలిని, మాజీ సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, పి సంస్థ చైర్మన్ వస్పరి స్వామి, బీదని కొమ్మురయ్య, వస్పరి బాలయ్య, నర్సయ్య, బాలస్వామి, కుళ్ళ రాంనర్సయ్య, వస్పరి భాస్కర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది

*ఆలేరు మే 22 ప్రభాతవా ర్త*



మొక్కలను పెంచుతూ వాటిని సంరక్షి ంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని జిల్లా పంచాయతీ అధికారి సునంద అన్నారు. గురువారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గ్రామపంచాయతీ పరిధిలో సోమేశ్వరాలయం వద్ద నిర్మించ తలపెట్టిన సామాజిక మరుగుదొడ్ల కొరకు, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా నిర్మించనున్న ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణం గురించి స్థల పరిశీలన చేశారు. అనంతరం గ్రామంలో మోరీల అవుట్ లైట్ లా దగ్గర కమ్యూనిటీ సోఫిట్ నిర్మాణాల గురించి కావలసిన భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీఓ అనురాధ దేవి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, గ్రామపంచా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మండల అభివృద్ధికి నాయకులు సహకరించాలి

*ఆలేరు మే 22 ప్రభాతవార్త*

ఆలేరు మండలం అభివృద్ధికి రాజకీయ నాయకులు సహకరించాలని తహసీల్దార్ వి. ఆంజనేయులు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయం లో నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించడంతో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జెనరల్ కుండె సంపత్ ఘనంగా శాలువాతో సత్కరించారు. వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, వస్పరి బాలస్వామి, సంగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భాషాభివృద్ధికి మాతృభాష కీలకపాత్ర

*రాజాపేట, మే 22 ప్రభాతవార్త*



భ్తాషా అభివృద్ధికి మాతృ భాష కీలకమైన పాత్ర వహిస్తుందని రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు. గురువారం మూడవ రోజు ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాల తాత్వికత అర్ధంచేసుకొని భోధనభ్యసన కార్యక్రమాలు నిబద్ధతతో నిర్వహించాలన్నారు. రిసోర్స్ టీచర్లు తెలుగు భోధన మెలకువలను వివరించారు. గ్రంథాలయల నిర్వహించడం లోని మెలకువలు వివరించారు. పఠనము లేఖనం, మూల్యాంకన ప్రగతి నమోదులద్వారా పిల్లలకు అభ్యాసన సమర్ధ్యల సాధన విషయాలు తరగతి లో చేపట్టే భోదనోపకరణాలుపై శిక్షణ జరిగింది. గణితోపకరణాలు, పాఠ్య పుస్తకాల, సాంస్కృతిక నేపథ్యాలపై మెలకువలపై శిక్షణ జరిగింది. రిసోర్స్ పర్సన్స్ గా నమిల భరత్ కుమార్, కరుణాకర్, భాస్కర్ మహేందర్, సరిత నరేష్, రాజ రాజేశ్వరి,లు శిక్షణ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాంనర్సయ్య, వంశీధర్, స్వరూప, అమృత, సత్తిరెడ్డి, నర్సింహులు ఉదయ్ కుమార్, ఉమా, కనకయ్య, పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రం కు అడవిపందుల బెడద

*రాజాపేట మే 22 ప్రభాతవార్త*

రాజపేట మండలం చల్లూరు గ్రామ ఐకెపి ధాన్యం కొనుగోలు



కేంద్రంలోని కుప్పలకు అడవి పందుల బెడద రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గురువారం తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత రెవెన్యూ బృందం ఆకస్మిక సందర్శనలు కొనసాగిస్తున్న సందర్భంగా చల్లూరు రైతుల ద్వారా ఈ విషయం తహసిల్దార్ కనుగొన్నారు. దీంతో రైతులకు నష్టం కష్టం కలగకుండా వెంటనే స్పందించి ధాన్యం రాశులను కాంటావేసి రైస్ మిల్లులకు తరలించే కార్యక్రమాన్ని అక్కడే ఉండి చేపట్టారు. తాసిల్దార్ వెంట ఆర్ఐ రమేష్, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులున్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన ప్రముఖులు



*రాజాపేట, మే 22 ప్రభాతవార్త*

రాజపేట కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దోళ్ల ప్రభాకర్ వరలక్షి ్మ దంపతుల కూతురు హారిక భాషల వివాహం జరగగా పలువురు ప్రముఖులు పాల్గొని ఆశీర్వదించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, కుమ్మరి లక్ష్మణ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజా మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కోయ మధులు నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ వరలక్షి ్మ దంపతులు వారిని సాదరంగా

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచాలి

*తుర్కపల్లి ,మే 22 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణ అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఐదు రోజుల ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను తమ పాఠశాలలో అమలు చేయాలని, ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు చతుర్విధ ప్రక్రియలు చేయాలని అన్నారు. బోధనా సామర్థ్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని అన్నారు. శిక్షణ కార్యక్రమానికి జిల్లా రిసోర్స్ పర్సన్ వనం వెంకటేశ్వర్లు శిక్షణ తరగతులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి. మాలతి ,మండల రిసోర్స్ పర్సన్లు అశోక్, సైదులు, సంపత్ రెడ్డి, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు

# అక్షయ రూరల్ డెవలప్ మెంట్ చే సర్టిఫికెట్ల పంపిణీ

*రాజాపేట, మే 22 ప్రభాతవార్త*

మహిళలు ఉపాధిలో రాణిస్తూ మరో 10 మందికి జీవన ఉపాధి కల్పించే విధంగా ముందుకెళ్లాలని అక్షయ రూరల్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ పి. రజిత రెడ్డి సూచించారు. గత 40 రోజుల నుండి బొందుగుల గ్రామపంచాయతీ మీటింగ్ హాలులో కుట్టు మిషన్ శిక్షణ కారులు జి. సరిత శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అబ్బూరి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

# ప్రశాంతంగా ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు జిపిఓ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో మొదలయ్యాయని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని ప్రతిభ జూనియర్ కాలేజ్ లో జరుగుతున్న ఇంటర్ మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. జిపిఓ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు.మే 25 న జరిగే జిపిఓ పరీక్ష నిర్వహణలో భాగంగా గురువారం సూర్యాపేట పట్టణంలోని పాలిటెక్నిక్ కాలేజీలో ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తూ ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర మోళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు




అవకాశం ఇవ్వకుండా, పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు.మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు. గురువారం చివ్వేంల మండలం వల్లభాపురం గ్రామంలోని జగన్మాత రైస్ ఇండస్ట్రీస్ ని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్నందున ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని ధాన్యం దిగుమతి చేసుకొని లారీలను పంపించాలని మిలర్ల యజమాన్యానికి సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ ఓ సుదర్శన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట

)హనుమ జయంతిని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్ లో శ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి జయంతి వేడుకలు గురువారం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ పివిసి అధినేత,ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి , కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధైర్యానికి విజయానికి ప్రతిరూపం ఆంజనేయస్వామి అని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరాధ్యమైన దైవం శ్రీరాముడైతే శ్రీరాముడికి ఆరాధ్యుడు ఆంజనేయ స్వామి అన్నారు. హనుమ జయంతి వేడుకలను వాడవాడల నిర్వహించి ఆధ్యాత్మిక చింతలను పెంపొందించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ ఈ



పూజా కార్యక్రమాల్లో శ్రీరామ్ సేవా సమితి సభ్యులు తోట శ్యాంప్రసాద్, కాసం జగన్, మహంకాళి రమేష్, మోరిశెట్టి శ్రీధర్, వీరవెల్లివిజయ్, పోతుగంటి మనోహర్, గుడిపాటి సురేష్, తోట శ్రీను, గరినే ఏకాంబరం, బుర్లే మధు సుధన్,పోలా నరేష్,మహంకాళి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు భావితరాలకు తెలపాలి

పభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మహనీయుల త్యాగాలను చరిత్రను భావితరాలకు తెలపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో షెడ్యూల్ కులముల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భాగ్యరెడ్డి వర్మ 137 జయంతి వేడుకలలో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతోనే సమాజ మార్పు జరుగుతుందని భావించిన భాగ్యరెడ్డివర్మ వారి అభివృద్ధి కోసం మండలి ఏర్పాటు చేసి విద్యార్థుల కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు భాగ్యరెడ్డి వర్మ 1906 హైదరాబాద్ సంస్థానంలో పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి పునాదులు వేశారు. ప్రజలలో చైతన్యం తీసుకురావడం కోసం 3300 ఉపన్యసాలు చేసారని,ఈ ఉపన్యాసాల ద్వారా సమాజంలో చైతన్యం కల్పించారని, సమాజంలో దళితుల చైతన్య కోసం విశేష కృషి చేసిన మానవుడని అన్నారు. దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం ఉద్యమించిన వారి చరిత్ర , త్యాగాలను



భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరికి బాధ్యతగా తీసుకోవాలని వారు ఆచరించి చూపిన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని మన బాధ్యతలను మనం నిర్వహిస్తే సమాజ అభివృద్ధి జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ కిషన్ నాయక్, డిటిడిఓ శంకర్,డియమ్బ్యచ్ఓ కోటాచలం, బి డబ్ల్యుఓ నరసింహారావు, డి ఎం డబ్ల్యు ఓ జగదీశ్వర్ రెడ్డి,మత్స్య శాఖ అదికారి నాగుల నాయక్, డి వై ఎస్ ఓ రామచంద్ర రావు, సంఘ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో మీలా మహదేవ్

సూర్యాపేట టౌన్, మే 22, ప్రభాతవార్త:

హనుమ జయంతిని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్ లో శ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి జయంతి వేడుకలు గురువారం కన్నుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ పివిసి అధినేత,ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి , కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధైర్యానికి విజయానికి ప్రతిరూపం ఆంజనేయస్వామి అని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆరాధ్యమైన దైవం శ్రీరాముడైతే శ్రీరాముడికి ఆరాధ్యుడు ఆంజనేయ స్వామి అన్నారు. హనుమ జయంతి వేడుకలను వాడవాడల నిర్వహించి ఆధ్యాత్మిక చింతలను పెంపొందించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో శ్రీరామ్ సేవా సమితి సభ్యులు తోట శ్యాంప్రసాద్, కాసం జగన్, మహంకాళి రమేష్, మోరిశెట్టి శ్రీధర్, వీరవెల్లివిజయ్, పోతుగంటి మనోహర్, గుడిపాటి సురేష్, తోట శ్రీను, గరినే ఏకాంబరం, బుర్లే మధు సుధన్,పోలా నరేష్,మహంకాళి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక , ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు మడారి ప్రభాకర్

సూర్యాపేట టౌన్, మే 22, ప్రభాతవార్త:

తెలంగాణ మలి దశ పోరాటంలో చురుకుగా పాల్గొన్న బహుజన విప్లకారుడు సామాజిక , ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు మండారి ప్రభాకర్ అని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. తెలంగాణ జేఏసీ నాయకుడు మడారి ప్రభాకర్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారోజు వీరన్న చైతన్య స్ఫూర్తితో బ హుజన ఉద్యమంలోనూ తెలంగాణ ఉద్యమంలోనూ ప్రభాకర్ ఎంతో కీలకపాత్ర పోషించారని అన్నారు. కన్ను నాగరాజు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంచం చంద్రకాంత్ జన సమితి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి గోపి విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ న్యాయవాది మాంద్ర మల్లయ్య యాదవ్, లక్క పాక నవీన్ రైతు కూలీ సంఘం నాయకులు వెంకటరెడ్డి దశరథ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట



వార్త

# బహుజన తెలంగాణ ఉద్యమాల్లో కీలక పాత్ర

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



తెలంగాణ మలి దశ పోరాటంలో చురుకుగా పాల్గొన్న బహుజన విప్లకారుడు సామాజిక , ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు మండారి ప్రభాకర్ అని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. తెలంగాణ జేఏసీ నాయకుడు మడారి ప్రభాకర్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారోజు వీరన్న చైతన్య స్ఫూర్తితో బ హుజన ఉద్యమంలోనూ తెలంగాణ ఉద్యమంలోనూ ప్రభాకర్ ఎంతో కీలకపాత్ర పోషించారని అన్నారు. ప్రభాకర్ కలలు కన్న తెలంగాణ నిర్మాణం కొరకు పోరాడు దాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కన్ను నాగరాజు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంచం చంద్రకాంత్ జన సమితి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి గోపి విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ న్యాయవాది మాంద్ర మల్లయ్య యాదవ్, లక్క పాక నవీన్ రైతు కూలీ సంఘం నాయకులు వెంకటరెడ్డి దశరథ తదితరులు పాల్గొన్నారు.

# అందమైన చేతిరాతతో అత్యుత్తమ మార్కులు

సూర్యాపేట టౌన్, మే 22, ప్రభాతవార్త:



పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ స్కూల్లో జిల్లా బాల కేంద్రం ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహించబడుతున్న వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా ఈరోజు ప్రముఖ చేతిరాత నిపుణుడు పల్లె మణి బాబు ఆధ్వర్యంలో ఈరోజు చేతిరాత అవగాహన వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన దాదాపు 300 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ తెలుగు అందంగా స్పష్టంగా వేగంగా శాస్త్రీయంగా రాయడం కోసం అవసరమైన చేతిరాత మెలకువల్ని విద్యార్థులకు పల్లె మణి బాబు ప్రాక్టికల్గా విశ్లేషిస్తూ తెలియపరచడం జరిగింది. అందమైన చేతిరాత రాయటం కేవలం పరీక్షలకు మాత్రమే ఉపయోగకరమైన అంశం కాదని మన ఆలోచన సరళి, శ్రద్ధ, ఏకాగ్రత పెంపుదలకు కూడా చక్కని చేతిరాత దోహదపడుతుందని ఆయన సూచించారు. భారతీయ విద్యా వ్యవస్థలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవడానికి తప్పకుండా రాత పరీక్షలే ఆధారమైన కారణంగా ప్రతి విద్యార్థి చక్కని దస్తూరి పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బాల కేంద్రం సూపర్డెంట్ బండి రాధాకృష్ణ, దాసరి సత్యం, సత్యనారాయణ సింగ్ ,ఉమా ,పద్మ ,అనిల్ ,సాయి ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## బ్యాంకర్లు లక్ష్యాలను సాధించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

బ్యాంకర్లు వారికి ఇచ్చిన లక్షణాలను సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో డిసిసి డీఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ చైర్మన్గా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చింతల బాపూజీ కన్వీనర్ గా వ్యవహరించారు ఈ సందర్భంగా 4వ త్రైమాసికంలో సాధించిన లక్ష్యాలను వివరించారు.వ్యవసాయ రుణాలలో గడిచిన 202425 సంవత్సరంలో బ్యాంక్ రూ,,2242.48 కోట్లు లక్ష ్యంగా పెట్టుకుంటే రూ,,4305.51 కోట్లు లక్ష ్యం చేదించినామని శాతం పరంగా 146.32 వృద్ధి సాధించామని అలాగే మొత్తం వ్యవసాయ రుణాలలో గడిచిన ఆర్థిక సంవత్సరం 2024 25 లో బ్యాంక్ వార్షిక బడ్జెట్ రూ,,5625.92 కోట్లు లక్ష ్యంగా పెట్టుకుంటే రూ,, 6693.16 కోట్లు లక్ష్యాన్ని చేదించామని. శాతం పరంగా 118.97 వృద్ధి సాధించామని. దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలలో గడచిన 202425 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు వార్షిక బడ్జెట్ రూ,, 2683.44 కోట్లు లక్ష ్యంగా పెట్టుకుంటే రూ,, 2387.65 కోట్లు లక్ష్యాన్ని సాధించామని శాతము పరంగా 88.97 వృద్ధి సాధించామని అన్నారు. అలాగే ప్రాధాన్యత రంగాలలో గడిచిన 202425 ఆర్థిక సంవత్సరంలో



బ్యాంకు రూ.7570.66 కోట్లు లక్ష ్యంగా పెట్టుకుంటే రూ,,7955.47 కోట్లు లక్ష్యాన్ని సాధించామని శాతం పరంగా 105.08 వృద్ధి సాధించామని, గడిచిన 202425 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వార్షిక ప్రణాళిక బడ్జెట్ రూ,,8994.16 కోట్లు బ్యాంకు లక్ష ్యంగా పెట్టుకుంటే రూ.10425.41 కోట్లు లక్ష్యాన్ని సాధించామని శాతం పరంగా 115.91 వృద్ధి సాధించామని అన్నారు. పి.ఎం రుణా లలోబ్యాంక్ వారికి 21,354 అప్లికేషన్లు వచ్చాయని, వీటిలో 19,389 దరఖాస్తులకు రుణాలు మంజూరు చేశామని తెలిపారు.అనంతరం 202526 వార్షిక ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ బి ఐ ఏ జి ఎం గోమతి, నాబార్డ్ డి డి ఎం రవీంద్ర నాయక్, ఎస్ బి ఐ ఏ జి ఎం అనిల్ కుమార్ మరియు అన్ని బ్యాంక్ ల అధికారులు జిల్లా అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

మోతె మే22 ప్రభాత వార్త.



మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంపై ఖాతాదారులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ప్రతి ఒక్క వ్యక్తి బ్యాంకు అకౌంట్ కలిగి ఉండాలని, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాకు అర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలన్నారు. రైతులకు బ్యాంకులు తక్కువ వడ్డీ రేటుకు క్రాఫ్ లోన్ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏటీఎం కార్డ్, సైబర్ క్రైమ్ పై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ అధికారి గోమతి, ఎఫ్ఎసి ఆఫీసర్ జగదీష్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వీరకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రవి, క్యాషర్ తేజ, క్లర్క్ మహమ్మద్ వహీద్,

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

చౌటుప్పల్, మే 22 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఆంజనేయస్వామి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ పెరుమాళ్ల ఆంజనేయ స్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయానికి నూతనంగా నిర్మించిన ప్రహరిగోడ నిర్మాణాన్ని దాత డా॥మూల సుదీర్-డా॥శ్వేతా ప్రియాంకలతో కలిసి ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రారంభించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. 1941లో హనుమాన్ విగ్రహం సామిడి నర్సమ్మ గ్రామస్తులకు తెలుపడంతో వెలుగులోకి వచ్చిందని ఈ సందర్భంగా ఆమెను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, బత్తుల శ్రీశైలం, పోలోజు శ్రీధర్బాబు, దేప రాజు, బత్తుల విష్వక్కుమార్, మొగుదాల రమేష్, ముత్యాల ప్రభాకర్రెడ్డి, ఢిల్లీ శంకర్రెడ్డి, వనం రాజు, బొడిగె భాస్కర్, ఆలయ ప్రదాన కార్యదర్శి పోలోజు శ్రీనివాసచారి, గోశిక భిక్షపతి, పోలోజు శ్రీనివాసచారి, కొలను రామదాసు, నామని వీరేశం, ముత్యాల పుష్ప భూపాల్రెడ్డి, కలకుంట్ల శివకుమార్, గజ్జెల లక్ష్మణ్, కర్నాటి జనార్ధన్, ఎన్నెం బాలరాజు, మెండె మల్లేశం, భూమేష్, గుర్రం బాలరాజు, వనం పాండు, పోలోజు రాజు, అజయ్, వంశీ, జగన్, శ్రీనివాస్, ధనుంజయ్య, ముత్యాల సత్తిరెడ్డి, ముత్యాల లక్ష్మారెడ్డి, సామిడి రాఘవరెడ్డి, పల్సం రవి, పోలోజు భాస్కరాచారి, పోలోజు శ్రీనివాసచారి, దోర్నాల భిక్షపతి తదితరులున్నారు. అదే విధంగా శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకల



సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఆలయ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి, తూర్పాటి నర్సింహా, ఆలయ అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, రోహిత్ మిత్రులు పాల్గొన్నారు. అదే విధంగా పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా మద్దెలమ్మ దేవాలయంలో శ్రీశ్రీశ్రీ పంచముఖ హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, గోశిక కరుణాకర్, గోశిక సుమతి, దినేష్, గోశిక రవి, గుర్రం నర్సింహా తదితరులున్నారు. రాత్రి పాటి మీది భక్తాంజనేయ స్వామి దేవాలయం నుంచి చిన్నకొండూరు రోడ్డులో గల రామాలయం వరకు ఆలయ కమిటీ ఆద్వర్యంలో, రామాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా సర్వీసు రోడ్డుల్లో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా హనుమాన్ జయంతి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

సూర్యాపేట టౌన్, మే 22, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్ తెలిపారు. గురువారం అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నెంబర్ నే0.2 లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమం లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారణ కొరకు కృషి చేయాలన్నారు. స్వచ్ఛమైన గాలి, తినే ఆహారం మానవునికి అతి ముఖ్యమైనవని వాటిని అందించే పర్యావరణానికి మనమందరం వివిధ రకాల వ్యర్థాలతో కాలుష్య పరుస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంటి నుండి చేతి సంచి తో బయలుదేరడం, ప్లాస్టిక్ కవర్లను తిరస్కరించడం, మొక్కలను నాటడం తో పాటు వాటి స 0రక్షి ంచడం, నీటిని పొదుపుగా ఉపయోగించడం వంటివి చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కలిగించుటకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై డోర్ స్టిక్కర్స్ ను ఆవిష్కరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సింగిల్ ప్లాస్టిక్ లేకుండా ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు పై గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్ సభ్యులు తల్లాడ రామచంద్రయ్య, డాక్టర్ లు శిరీష, అలేఖ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# రేషన్ డీలర్ల నియామక నోటిఫికేషన్ రద్దు

చౌటుప్పల్, మే 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై శాఖ జిఓ నెం. 20/2018 ఆదేశాల మేరకు చౌటుప్పల్ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ చౌకధరల దుకాణాలకు డీలర్లను భర్తీ చేయుటకై మెహెచ్/356/2022 తేదీ 10.05.2023 ద్వారా జారీ చేసిన నోటిఫికేషన్ను రద్దు చేస్తున్నట్లు చౌటుప్పల్ ఆర్డిఓ వి.శేఖర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎంఎస్ నెం. 14ను తేదీ 16.06.2023 ద్వారా మరణించిన డీలర్ల కుటుంబాలకు వారసత్వంగా నియామకాల కోసం కనీస వయస్సును 40 సం.రాల నుంచి 50 సం.రాలకు పెంచిందన్నారు., అదే విధంగా జిఓ ఎంఎస్.ఎం.33 తేదీ 14.04.2025 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్లు పునర్వ్యవస్థీకరించడం జరిగిందన్నారు. గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ తర్వాత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో కొన్ని షాపులకు కారుణ్య నియామకాలు జరిగాయని, కొన్ని షాపులకు రిజర్వేషన్ల ఖరారులో మార్పులు చేయడంతో జారీ చేసిన నోటిఫికేషన్ను రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి షాపులకు డీలర్ల నియామకాల కోసం త్వరలో మరో నోటిఫికేషన్ను జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మారిన విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు

చౌటుప్పల్, మే 22 ప్రభాతవార్త

చౌటుప్పల్ డివిజన్లోని విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు మారాయి. డిఈ స్థాయి నుంచి ఎఈ, లైన్మెన్ల వరకు నూతన నంబర్లను కేటాయించారు.

| | |
|---|---|
| చౌటుప్పల్ డిఈ ఆపరేషన్- | 8712 472004 |
| ఎడిఈ ఆపరేసన్- | 8712472005 |
| ఎఈ- | 8712472017 |
| గ్రీన్ ఇండస్ట్రీయల్ సబ్స్టేషన్- | 8712472024 |
| మల్కాపురం సబ్స్టేషన్- | 8712472034 |
| చౌటుప్పల్ సబ్స్టేషన్- | 8712472033 |
| ఐపిడిఎస్ తంగడపల్లి సబ్స్టేషన్- | 8712472035 |
| డి.నాగారం సబ్స్టేషన్- | 8712472036 |
| ఫ్యూజ్ ఆఫ్ కాల్- | 8712472037 |
| ఎస్.లింగోటం సబ్స్టేషన్- | 8712472038 |
| జైకేసారం సబ్స్టేషన్- | 8712472039 |
| కొయ్యలగూడెం సబ్స్టేషన్ - | 8712472040 |
| పంతంగి సబ్స్టేషన్- | 8712472041 |
| మందోళ్లగూడెం సబ్స్టేషన్ - | 8712472042 |
| శేరిళ్ల సబ్స్టేషన్- | 8712472066 |
| జైకేసారం లైన్మెన్- | 8712472067 |
| చౌటుప్పల్ లైన్మెన్(సి)- | 8712472086 |
| చౌటుప్పల్ లైన్ ఇన్స్పెక్టర్- | 8712472087 |
| చౌటుప్పల్ లైన్ ఇన్స్పెక్టర్- | 8712472088 |
| చౌటుప్పల్ లైన్మెన్(బి)- | 8712472089 |
| మల్కాపురం లైన్మెన్- | 8712472091 |
| చౌటుప్పల్ లైన్మెన్(ఎ)- | 8712472092 |
| పంతంగి లైన్మెన్। | 8712472093 |
| చిన్నకొండూరు లైన్మెన్- | 8712472094 |
| లక్కారం లైన్మెన్- | 8712472095 |

## ఘనంగా భాగ్యారెడ్డి వర్మ జయంతి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) కులవివక్షత పోగొట్టడానికి, నిమ్న కులాలకు రిజర్వేషన్ కల్పించడానికి కృషి చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ దళిత వైతాళికుడుగా, సంఘ సంస్కర్త గా ఆది ఆంధ్ర సభ స్థకులుగా ప్రసిద్ధి చెందారు అని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం నందు జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎస్పీ నరసింహా భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏ ఆర్అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి , సిబ్బంది తో కలిసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో ఏవో మంజు భార్గవి, ఏ ఆర్ డి ఎస్ పినరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, ఆర్ ఐ నరసింహ, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

## అకాల వర్షానికి కూలిన పెంకుటిలు

తుంగతుర్తి . మే 22. (ప్రభాతవార్తమండలంలో



బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షానికి ఇల్లు కూలిపోయిన ఘటన మండల పరిధిలోని వెంపటి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వెంపటి గ్రామానికి చెందిన వెలిశాల వెంకన్న కూలినాలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో కురిసిన అకాల వర్షానికి పెంకుటిల్లు పూర్తిగా కూలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో కుటుంబం ఉంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

సూర్యాపేట టౌన్, మే 22, (ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ రోడ్డులో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం హనుమ జయంతి వేడుకలు వేద పండితులు ధరూరి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున 3 గంటల నుండి భానుపురి హనుమాన్ చాలీసా భక్త బృందం, హనుమత్ దీక్ష భక్త బృందం, హనుమాన్ చాలీసా పారాయణ భక్త బృందం చే 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. వేద పండితులు స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి నూతన పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆరగింపు, మంగళ శాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహించారు. లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ పోలబోయిన నరసయ్య యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మోరిశెట్టి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ఎలిమినేటి అభినయ్, బైరు శైలేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, ముదిరెడ్డి లింగారెడ్డి , అబ్దుల్ రహీం , చల్లా లక్ష్మీకాంత్ ,జయ ప్రసాద్ , ఎస్ ఎల్ ఎస్ సాయి కృష్ణ , త్రివేణి అప్పారావు, హరికృష్ణ , బండారు సత్యనారాయణ,దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, దరూరి శ్రీధరాచార్యులు, ధరూరి శ్రీనాథ చార్యులు,ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తౌనుకునూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు జాప్యంతో రైతాంగానికి తీవ్ర నష్టం

తుంగతుర్తి. మే 22. (ప్రభాతవార్త:

కొనుగోళ్ల జాప్యంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్ర రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు . నియోజకవర్గం కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో చాలావరకు ధాన్యం అలాగే ఉందని వరి నీ కోసి రాశులు పోసి రెండు నెలలు కావస్తున్న. ఇప్పటివరకు కాంటాలు కాక అకాల వర్షాలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో వారాబంది విధానంతో చాలా వరకు పంటలు ఎండి రైతులు నష్టపోతే ఇప్పుడు చేతికొచ్చిన పంట కూడా వర్షానికి నష్టపోతున్నారని అన్నారు .కొనుగోలు కేంద్రాల నుండి త్వరగా ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి అన్నారు తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ దాస్ నాగరాజు ,గాజుల మహేందర్ ,ఉప్పుల లింగయ్య, ఎల్లబోయిన బిక్షం, కత్తుల నరేష్ ,పూసపల్లి శ్రీనివాస్ ,బొంకూరి. నవీన్, పోడేటి సాయి కృష్ణ, పులిపంపుల సైదులు ,తదితరులు పాల్గొన్నారు.

## దళిత వైతాళికుడు, సంఘ సంస్కర్త, ఆంధ్ర సభ స్థాపకుడు భాగ్యరెడ్డి

సూర్యాపేట టౌన్, మే 22, (ప్రభాతవార్త:

హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేసిన మహోన్నత వ్యక్తి భాగ్య రెడ్డి వర్మ అని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు గురువారం నాడు భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్లశ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## స్తంభానికి మార్కెట్ చైర్మన్ ప్రత్యేక పూజలు.

తిరుమలగిరి మే 22 (ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో గురువారం రోజు నవగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం, నూతన శివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ ఆలయ నిర్మాణ దాతలు బైరెడ్డి వీరారెడ్డి మాజీ సర్పంచ్ బైరెడ్డి సోమిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధూపాటి మల్లయ్య మార్కెట్ డైరెక్టర్ చెరుకు వేణుగోపాలరావు గ్రామ శాఖ అధ్యక్షులు దుపాటి అశోక్ మాజీ సర్పంచ్ ఎల్లంల యాకయ్య యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఎల్లంల యాకయ్య కుంభం వంశీ ఏపూరి యాకన్న సకినాలయాకేష్ ఎల్లముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి కాంతాలు వేయాలి

తిరుమలగిరి మే 22 (ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో ఐకెపి మరియు పిఎసిఎస్ మెప్మా దారా కొనుగోలు చేస్తున్న వడ్లను సమయానికి కాంతాలు వేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తహసీల్దార్ హరిప్రసాద్ అన్నారు గురువార నాడు మున్సిపాలిటీ కేంద్రంలోని మాలిపురం వద్ద ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే కాంటాలు వేయాలని ఆయన సూచించారు తడిసిన ధాన్యాన్ని వెంటనే లారీలకు లోడ్ చేసి మిల్లులకు పంపాలని ఆయన సూచించారు ఏదన్నా ఇబ్బంది ఉంటే తనను సంప్రదిస్తే మిల్లుల యజమానులతో మాట్లాడతానని ఆయన చెప్పారు ఆయన వెంట డిప్యూటీ తాసిల్దార్ జానీ మమ్మద్ ఏపిఎం మధుసూదన్ సెంటర్ నిర్వాహకులు రైతులు తదితరులు ఉన్నారు

## రామలింగేశ్వర ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎం.ఎల్ ఎ.

తిరుమలగిరి మే 22 (ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గురువారం పాల్గొన్నారు. కిషోర్ కుమార్ కు డప్పు చప్పులతో ఒగ్గుడోలు వాయిద్యాలతో మంగళ హారతులతో గుండె పురి గ్రామ ప్రజలు స్వాగతం పలికారు. కిషోర్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలందరికీ శుభం కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకులు మద్దెల సందీప్, పాలకుర్తి శ్రీకాంత్, పానుగంటి నరసింహారెడ్డి, పాలకుర్తి ఉపేందర్, , పాక వెంకన్న, మున్నూరు వెంకన్న, అవిరబోయిన సైదులు, పాలకుర్తి లాలు, కొమ్ము బిక్షం, బలిక నగేష్, పేరమండ్ల జానీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల చేతిలో మొక్కల సంరక్షణ

సూర్యాపేట టౌన్, మే 22, (ప్రభాతవార్త:.



.అమృత్ 2.0 లో భాగంగా ఉమెన్ ఫర్ ట్రీ లో కార్యక్రమంలో భాగంగాపురపాలక సంఘము సూర్యాపేట పట్టణంలోని పుల్లారెడ్డిచెరువు ప్రక్కనమొక్కలు నాటి వాటిని పర్యవేక్షణ,సంరక్షణ చేయువనులను మహిళా పొదుపు సంఘాల సభ్యులకు కేటాయించి వారికి పనులు అప్పచెప్పదము జరుగుతుంది అని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు, ఈ సందర్భంగా పుల్లారెడ్డి చెరువు ప్రాంతంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలననుసరించి మహిళా సంఘసభ్యులకు ఇక నుండి మొక్కలు పెంచి సంరక్షణ చేయుటకు గాను ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమమును ఏర్పాటు చేశారు అన్నారు. దీనిద్వారా మహిళలకు ఉపాధి కల్పనతో పాటు పట్టణంలోపచ్చదనం పెంపు జరుగునన్నారు.ఈ సందర్భంగా మహిళ సంఘము సభ్యులకు చెట్లు పెంపకం నకు సంబంధించిన స్థల పరిశీలన చేయుట జరిగింది.అనంతరం మొక్కలు ఎలా పెంచాలో వివరించుటకు గాను నర్సరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇఇ యమ్.కిరణ్,డి.ఇ.సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,టీ.ఓ .రాజారెడ్డి,టీఎంసీ శ్వేత,ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్,యాదగిరి,రంజిత్,శివ ప్రసాద్,వసంతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

మోతె మే 22 (ప్రభాత వార్త..

హనుమాన్ జయంతిని గురువారం మండల పరిధిలోని సిరికొండ, నామవరం, హుస్సేనాబాద్ , మామిళ్ళ గూడెం గ్రామాలలో పూజారులు వేదమంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు. సిరికొండ గ్రామంలో భక్తజన సందోహం మధ్య పూజారి తీరాల రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు తమ మొక్కలు తీర్చుకున్నారు. నామవరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి, విద్యుత్ శాఖ డి ఈ కృష్ణయ్య, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## నారాయణపూర్ ఎన్కౌంటర్ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

సూర్యాపేట టౌన్, మే 22, (ప్రభాతవార్త:

ఎన్కౌంటర్లో అమరులైన కామ్రేడ్ నంబాల కేశవరావు మరియు తదితర 27 మంది ఎన్కౌంటర్ల పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి... కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి నిన్న దండకారణ్యం చత్తీస్గఢ్లోని నారాయణపూర్ వద్ద సిపిఐ మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ నంబాలా కేశవరావు తో పాటు 27 మందిని కాల్చి చంపిన ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఎన్కౌంటర్లకు నిరసనగా ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అవలంబిస్తూ, ప్రశ్నించే గొంతులను నలిపివేయలని చూస్తుందని అన్నారు. 2026 కల్లా నక్సలిజం లేకుండా అంతం చేస్తానని ఉత్తర ప్రగల్భాలు పలుకుతుందని, కానీ హిట్లరూ ముసోలియన్ లాంటి నియంతలే కమ్యూనిజాన్ని అంతం చేస్తామని చెప్పి,చివరకు వాళ్లే కాలగర్భంలో కలిశారని గుర్తు చేశారు. ఎమర్జెన్సీ పెట్టిన ఇందిరాగాంధీ కూడా ఇలాంటి విధానాల వల్ల ప్రజల ముందు అభాస్పాలు అయిందని తెలియజేశారు. మోడీ అమిత్ షా లాంటి వాళ్ళు ఎంతమంది వచ్చినా, ప్రజా సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వాలు ఉన్నంతకాలం, నక్సలిజం అజయేమని గుర్తు చేశారు. మోడీ, అమిత్ షా ఆస్తులపై న్యాయ విచారణ చేయాలని, వీరు అధికారంలోకి వచ్చి ఎన్ని వేల కోట్లు సంపాదించారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, పిటడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ఒంటికొమ్మ సంతోషి, ఐతరాజు పద్మ, టియుసిఐ జిల్లా నాయకులు చిత్తలూరి లింగయ్య, పిఓడబ్ల్యు నాయకులు పేర్ల మల్లమ్మ, గుండగాని రేణుక, పాల్వాయి అనసూయ, బొజ్జ ముత్తయ్య, పాల్వా యేసు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఈనెల 25 కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మైనార్టీ కార్పొరేషన్, మండల అభివృద్ధి అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ పరిశీలించి పూర్తి చేయాలని కేటగిరి వైజ్ గా రిజర్వేషన్ నిష్పత్తిని అనుసరించి జూన్ 25 వరకు మండల స్థాయి కమిటీలతో ఎంపిక పూర్తి చేసి జిల్లా స్థాయికి లబ్ధిదారుల జాబితాను అందజేయాలని కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న దరఖాస్తులు అర్హులైన జాబితాను కూడా పూర్తిచేసి జూన్ 2 నాటికి లబ్ధిదారుల కు మంజూరు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇందుగాను పూర్తి స్థాయిలో అధికారులు



ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇడి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, పశుసంవర్ధక అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎల్డీఎం బాపూజీ, డిప్యూటీ సీఈఓ శిరీష, మెప్మా పీడీ రేణుక, మత్స్యశాఖ అధికారి నాగయ్య, డి డబ్ల్యు ఓ నరసింహారావు, డిటిడిఓ శంకర్, డి ఎం డబ్ల్యు ఓజగదీష్ రెడ్డి, యస్సి అబివ్రద్ది అధికారి దయానందరాణి, సర్వే అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంవిఐ ఏ ఆదిత్య, ఆడిట్అధికారి శ్యామ్ సుందర్ ప్రసాద్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దరఖాస్తుల పరిశీలన సత్వరమే చేపట్టాలి

**జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి**

భువనగిరి, మే 22 ప్రభాతవార్త :



అర్హులైన లబ్ధిదారులు అందించిన దరఖాస్తులను రాజీవ్ యువ వికాస పథకంకు ఎంపిక త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక పై సంబంధిత అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ముందుగా ఏ యూనిట్ ఏ శాఖ పరిధిలోకి వస్తున్నదన్నది నిర్ధారించుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు యూనిట్ కాస్టును అంచనా వేయాలని ఆయా ప్రాంతంలోని డిమాండ్ కు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. మరికొన్ని యూనిట్ల స్థాపనకు ఆయా గ్రామాల గ్రామపంచాయతీ అనుమతులు పట్టణంలో అయితే మునిసిపాలిటీ అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. మత్స్య, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యాన, డి ఆర్ డి ఏ, తదితర విభాగాల కింద వచ్చే ప్రతి యూనిటును క్షుణ్ణంగా సమీక్షి ంచారు. అంతేకాకుండా ఉపాధిలో భాగంగా వివిధ రకాల వ్యాపారాలు, వాహనాల కొనుగోళ్లపై సమీక్షి స్తూ ఆయా కుటుంబాల స్థితిగతులను పరిగణలోకి తీసుకోవాలని ఇతరత్రా కార్యక్రమాల ద్వారా అవసరమైతే శిక్షణ కార్యక్రమాలు ఇప్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత వ్యవధి లోగా సాధించేందుకు అధికారులు అంకిత భావంతో పని చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీసీఈఓ శోభారాణి డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్, ఫిషరీస్ ఏడి రాజారామ్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మోతిలాల్, బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, ఉద్యాన శాఖ అధికారి సుభాషిని, వైద్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్, పరిశ్రమల శాఖ ఏడి విజయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

మిర్యాలగూడ. మే 22 ప్రభాతవార్త:



వివిధ కేటగిరీల కింద మంజూరైన సామాజికభద్ర త చేయూత పెన్షన్ ల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం స్థానిక కళా భారతి లో చేయూత పథకం పై నిర్వహించిన నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ వృద్ధాప్య, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళల, చేనేత, గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూత పథకంలోని సామాజిక భద్రత పెన్షన్ల వివరాలను ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శుల లాగిన్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారు, వివిధ కారణాలతో బయోమెట్రిక్ పడని వారి కి మాత్రమే పంచాయతీ కార్యదర్శి వారి బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లు చెల్లించాలని, శాశ్వతంగా వలస వెళ్లిన వారు ఇతర పెన్షన్లను బయోమెట్రిక్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు డ్రా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మూడు నెలలకు మించి శాశ్వతంగా వలస వెళ్లినవారు, చనిపోయిన వారు, ఇతర కేసులకు సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి అంతర్జాలంలో అప్డేట్ చేయాలన్నారు. ప్రత్యేకించి వృద్ధాప్య పెన్షన్లు చనిపోయిన వారి పేర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి అంతర్జాలం జాబితా నుండి తొలగించాలని, ఒకవేళ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు ఉంటే ఆ వివరాలను స్పష్టంగా పేర్కొన్నారని ఆదేశించారు. జిల్లాలో సుమారు 29 వేల పెన్షన్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో పరిశీలించి చనిపోయిన వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడం, వృద్ధాప్య పెన్షన్ దారు చనిపోతే వారి స్థానంలో భార్య లేదా భర్తకు పెన్షన్ మంజూరు చేయడంతో ఆ సంఖ్య 2 వేల కి వచ్చిందని తెలిపారు. ఈ వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు అంతర్జాలంలో అప్డేట్ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో మరణ రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని, రానున్న మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రానున్న వర్షాకాలం సీజన్ లో వనమాసో త్సం కింద మొక్కలను నాటేందుకు అవసరమైన స్థలాన్ని గుర్తించడం తో పాటు మొక్కలను పెంచేందుకు 2025 26 సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణను రూపొందించి సమర్పించాలన్నారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు మరుగుదొడ్లను మంజూరి చేయడం జరుగుతదని, అలాగే ప్రతి ఇంట్లో, ప్రభుత్వ సంస్థల్లో సోక్ ఫిట్ నిర్మాణం జరిగేలా చూడాలన్నారు. చేయూత పెన్షన్లు అర్హత, నియమ, నిబంధనలు, పెన్షన్ల పంపిణీలు పంచాయతీ కార్యదర్శులు పాటించవలసిన నియమాలు, అథ ం టికేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, డి ఆర్ డి ఓ పథక సంచాలకులు ఎడవల్లి శేఖర్ రెడ్డి, రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ సంచాలకులు గోపాల్ రావు, ఇన్చార్జి జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, మున్సి పల్ కమిషనర్ మహమ్మద్ యూసఫ్, ఎంపీడీవోలు శేషగిరి శర్మ, కున్ రెడ్డి విజయ కుమారి. మాతంగి రమేష్. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

బీబీనగర్, మే 22 ప్రభాతవార్త

:ఈనెల 30న గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి హామీ పని పెట్టాలని, ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సి ంహ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కార్మికులతో కలిసి ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రమును విడుదల చేశారు. ఈ సందర్భంగా నర్సి ంహ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేయడం వలన వామపక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదని అన్నారు. మరోపక్క పట్టణాలు, మున్సి పాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల ఏర్పాటు పేరుతో గ్రామాలను విలీనం చేసి ఉపాధి హామీ పనిని బందు చేసి లక్షలాది మంది వ్యవసాయ కూలీలకు పని లేకుండా చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రతి సంవత్స రం కూలీల సంఖ్య పెరుగుతుంటే బడ్జెట్లో నిధులు మాత్రం తగ్గిస్తున్నారని ఈ సంవత్స రం 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని అడిగితే రూ 86 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీని అందులో పని చేస్తున్న కూలీలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని అన్నారు. పలు డిమాండ్స్ తో తో నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు, పేదలు ఎత్తున పాల్గొనాలని నర్సి ంహ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి సునీత, ఉపాధి హామీ కార్మికులు దేవరుప్పల సత్యలక్షి ్మ, బింగి లావణ్య, గుండగళ్ల లావణ్య, ఉడత నరసింహ, పేరబోయిన బాల్ నరసింహ, కుశంగల పుష్పమ్మ, సుక్క పద్మ, రాంపల్లి భాగ్య, గుండగల్ల దీపిక, కుక్కదూవ్ పద్మ, గంగాదేవి పద్మ, కశంగల రేణుక, కుశంగల కల, పొట్ట యాదగిరి, మంగ బాలయ్య, పొట్ట మైసమ్మ, పక్క లక్ష ్మమ్మ, కమలమ్మ, అలివేలు, బాలమని తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

**భక్తులకు అన్నప్రసాద వితరణ**

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 22





నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం ఘనంగా హనుమాన్ జయంతి ఉత్స వాలు ఆలయ ప్రధాన అర్చకులు గుండెపూడి జానకిరామశర్మ, సహాయ అర్చకులు ఉత్తరపల్లి నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం తెల్లవారుఝామున గణపతి పూజ, పుణ్యాహ వాచనం, స్వామి వారికి అభిషేకాలు, సిందూర లేపనం, అష్టోత్తర శతనామావళి పూజ, అర్చనలు, హనుమాద్రాయత్రి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, గుండేపూడి కార్తీక్ శర్మ, వట్టి మర్తి గ్రామ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం అర్చకులు అక్కెనపల్లి బీష్మాచార్యులు, గ్రామస్థులు పసునూరి శ్రీనివాస్ వరలక్ష్మి, పసునూరి దయాకర్ వాసవి, అన్నప్రసాద దాతలు బండారు శ్రీనివాస్ గీత, మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న యాదవ్ ,వడ్డెగోని నర్సి ంహ్మ, మేడబోయిన శ్రీనివాస్ (బొంబాయి), దోస పాటి విష్ణుమూర్తి, గుజ్జం సత్యం, కొప్పు బాగ్యమ్మ, పుల్లెంల వెంకట్ ,మహేష్, సంతోష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.